



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 04, మే 2025 | 16 పేజీలు


## నీట్ పరీక్ష నిర్వహణకు
# అన్ని ఏర్పాట్లు పూర్తి


2 లో..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే

-మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పికిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు




నిరు పేదలకే ఇంది రమ్మ ఇల్లు - కలెక్టర్ షేక్ రిజ్వాన్

16లో..









# అక్రమ పశువుల రవాణాకు అడ్డుకట్ట




## పశువుల అక్రమ రవాణా చేపడితే నిందితులకు కఠిన శిక్షలు తప్పవు..

### ఎస్సై కొప్పుల తిరుపతిరావు

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాతవార్త

ములుగు జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు హెచ్చుమీరుతున్న పశువుల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వెంకటాపురం మండలంలోని టేకులబోరు సమీపంలో శనివారం ఉదయం 5 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న రెండు వాహనాలను తనిఖీ చేయగా అక్రమంగా రవాణా చేస్తున్న పశువులు పోలీస్ అధికారుల



కంటపడ్డాయి. అక్రమంగా పశువులు రవాణా రెండు వాహనాలలో చేస్తున్నారన్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. ఆ వాహనాల నెంబర్లు డీసీఎం వాహనం నెంబర్: లీబీ 04బిళి 4655, గూడ్స్ క్యారియర్ నెంబర్: గిళీ 02 గీదీ 1423. ఈ రెండు వాహనాలలో కలిపి మొత్తం 44 పశువులను అక్రమ రవాణా చేయుచుండగా పట్టుకొని పంచనామా నిర్వహించి మొత్తం 44 పశువులు విలువ సుమారు రూ: 4,40,000/ వాటిని స్వాధీనపరుచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి సేఫ్ కస్టడీ గురించి పశువులను గోశాలకు తరలించినట్టు పోలీసులు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పశువుల అక్రమ రవాణాలో పట్టుబడ్డ ఐదుగురి నిందితుల వివరములు తెలిపారు.

కాళ్ళ కృష్ణ, షేక్ అలీ పాషా, మారపాక రాజు, ఇనుగాల. ఐలయ్య, ఇనుగాల. లక్ష్మణ్ ల పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు.

# రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగుండా కొనుగోలు ప్రక్రియ జరగాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి/గోదావరిఖని, ప్రభాతవార్త:

రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని కుర్మపల్లి, పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపు కోసం అవసరమైన మేర వాహనాలు, హామాలీ కూలీలను అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు



కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట పాలకుర్తి తహశీల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్



జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున గ్రామ స్వరాజ్య స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంతో పాటు, రఘువీర్ సింగ్ ఉచితంగా తన సొంత గృహమైన మహవీర్ సింగ్ నిలయం ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రఘువీర్ సింగ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ స్వయంగా తానే కుట్టు మిషన్ శిక్షణలో కొన్ని మెలకువలను అవగాహన చేసుకొని, ఆడబిడ్డలకు తగు సూచనలు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ జూలపల్లి మండల కేంద్రంలో సరైన ఉపాధి లేక కొన్ని కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదింటి ఆడబిడ్డల కోసం, వారి ఉపాధి కోసం, గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా 50 శాతం సబ్సిడీతో కుట్టుమిషన్లు అందించడమే కాకుండా, మహిళల కోసం ఉచితంగా వారి నాన్న మహావీర్ సింగ్ నివాస్ గృహంలో దాదాపుగా 40 నూతన కుట్టుమిషన్లను మా ఆడబిడ్డల కోసం గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా అందించి, ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన గ్రామ స్వరాజ్య సంస్థ నిర్వాహకులను రఘువీర్ సింగ్ అభినందించారు. తదనంతరం వారి కోరిక మేరకు ఉచితంగా మహావీర్ సింగ్ నివాస్ నిలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి వారికి అండగా నిలిచిన రఘువీర్ సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, వారిని మర్యాదపూర్వకంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ధనలక్ష్మి ృ, టైలర్ మిట్టపల్లి స్వప్న, నాయకులు పొలగాని సతీష్, బండి రాజిరెడ్డి, మేర శ్రీనివాస్, గంగిపెల్లి శ్రీనివాస్, మిట్టపల్లి భాస్కర్, కోడూరి శ్రీనివాస్ తోపాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఐఎన్‌టియుసి

**యూనియన్ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**
**ఓసిపి 1లో ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



కార్మికుల శ్రేయస్సుకై నాటి దేశ నాయకులచే ఏర్పాటు చేసుకున్న కార్మిక యూనియన్ ఐఎన్‌టియుసి అని, నాటి నుంచి అనుక్షణం పనిచేస్తూ, ఎన్నో హక్కులను సాధించి, ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఐఎన్‌టియుసి ఉంటుందని యూనియన్ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. ఐఎన్‌టియుసి 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్ వద్ద యూనియన్ జెండాను శనివారం సీనియర్ కార్మికుడు కృష్ణమూర్తి, ఓసిపి 1 ఫిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి నాయకులకు, కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మూడు షిఫ్ట్‌ల కార్మికులకు టీ, టిఫిన్ ఉచితంగా అందించారు. కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ మే 20న తలపెట్టిన సమ్మెకు కార్మిక వర్గం మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ప్రభాకర్ రెడ్డి, ఆరీఫ్, రవికుమార్, రాంచందర్ రావు, బాపు, రఘు, జి.శ్రీను, నాగరాజు, తిరుమలేష్, రాజన్న, సైదం వికాస్, కుందారం బాపన్న, సురేష్ తదితరులున్నారు.

# రైల్వే డిపో ఎడిఎంఇకి సమ్మె నోటీసు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం రైల్వే డిపో ఎడిఎంఇకి, అధికారులకు సిఐటియు ఆధ్వ



ర్యంలో సమ్మె నోటీసును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు, వ్యవసాయ కార్మిక విధానాలకు నిరసనగా జాయింట్ ఫ్లాట్ ఫర్ ఆఫ్ ట్రేడ్ యూనిట్స్, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు, సంతకిసార్ మోర్చా, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదిక మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. అందులో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వేలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, బోనస్, కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని, రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మోడీ తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు, కనీస పెన్షన్ రూ.10వేలు నిర్ణయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ నిలిపివేయాలని, కార్మిక చట్టాలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని, జిఓ ప్రకారంగా కనీస వేతనాలు చెల్లించాలని, 2022 నుంచి పెండిరగ్‌లో ఉన్న జీవోలను వెంటనే విడుదల చేయాలని, ఈఎస్ఐ, బోనస్, పిఎఫ్‌లపై ఉన్న సీలింగ్‌ను ఎత్తివేయాలని తదితర డిమాండ్లతో మే 20న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను రైల్వేలోని అన్ని విభాగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు బొంకూరి మహేష్, కే.తిరుపతి, ఇ.ప్రదీప్, లాలూ నాయక్ తదితరులున్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అడ్మిషన్లు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మండలంలోని భూపతిపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో అడ్మిషన్ల కొరకై దరఖాస్తులు సీఈసీ, ఎం పి హెచ్ డబ్ల్యు ఇంగ్లీష్ కోర్సు లలో సీట్ల కొరకు అడ్మిషన్స్ లు ప్రారంభమైనవని ఈ నెల 5. 5. 2025 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న పేర్కొన్నారు.

# మిగులు భూమిని మింగేశారు

## పంచాయతీ పాలకవర్గాలు లేక మితిమీరుతున్న కబ్జాదారులు ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తుల వేడుకలు

ఐనవోలు,ప్రభాతవార్త

గూడు లేని నిరుపేదలకు గత భుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా మి గులు భూములను కొందరు కబ్జాదారులు మింగేశారు.వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా,ఐనవోలు మండలం,కక్కిరాలపల్లి గ్రామంలో గత ప్రభుత్వాలు ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేట్ వ్యక్తుల నుండి భూమిని కొను గోలు చేసి తిరిగి ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయగా మిగులు భూములు గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్నట్లు గ్రామ పూర్వికులు చెబుతున్నారు.కాగా ఊర చెరువు క ట్టకింద సర్వే నెంబర్ 2,6 లో 4 ఎకరాల 06 గుంటల భూమిలో డబుల్ బెడ్రూం ఇండ్లకి,1ఎకరం పల్లె ప్రకృతి వనానికి పోగా ఎని మిది గుంటల మిగులు భూమి ఉన్నట్లు సర్వే మ్యాప్ ఆధారంగా తెలుస్తుంది.ఎస్సీ కాలనీ 9వ వార్డులో మెయిన్ రోడ్డుకు అనుకొని దళితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా మిగులు భూమి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం లేక పో వడంతో అడిగే వారు కరువై అదునుగా భావించిన కొందరి కబ్జాదారుల కన్ను అట్టి మిగులు భూము లపై పడి ఆక్రమించుకున్నారని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ మిగులు భూమి పక్కన ఉన్న వారి మధ్య అట్టి భూమి కోసం తరచు గొడవల కా రణంగా ఓ మహిళను కొట్టడంతోఆస్పత్రి పాలైనట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.గతంలో ప్రభుత్వ మిగులు భూములపై వార్త దినపత్రికలో ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోడంతో కబ్జాదారుల ఆగడాలకు అ డ్డు అదుపు లేకుండా పోయింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా కాపాడి గ్రామ పంచాయతీ ఆధీనంలోకి



తీసుకొని ప్రజా ప్రయోజనాలకు కేటాయించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.దీనిపై వివరణ కోసం తాసిల్దార్ విక్రమ్ కుమార్ ను చర వాణి ద్వారా ప్రయత్నించగా అందు బాటులోకి రాలేదు.గ్రామ పంచాతీ కార్య దర్శి నిర్మల్ కుమార్ ను వి వరణ కోరగా ఇట్టి భూములపై తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ ను వివరణ కోరగా దళితవాడలో ప్రభుత్వ మిగులు భూమి కోసం పలుమార్లు పలువురి మధ్య గొడవలు జరగగా ఘటన స్థ లాన్ని సందర్శించి అట్టి భూమిని గ్రా మపంచాయతీ ఆధీనంలో కి తీ సుకుని సరిహద్దులు నిర్ణయించే వరకుఎవరు కూడా వినియోగించు కోవద్ద ని ఇట్టి విషయాన్ని పంచాయతీ సెక్రె టరీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.



# భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకున్న మాజీ చీఫ్ విప్,దాస్యం దంపతులు మరియు బీఆర్ఎస్ నేతలు

మే 3, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంనందు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని, వరంగల్ పశ్చిమ మాజీ శాసనసభ్యులు,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, తీళిళీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, దాస్యం వినయ భాస్కర్ రేవతి దంపతులు దర్శించుకోని మొక్కులు సమర్పించువడం జరిగింది, ఈ సందర్భంగా దాస్యం వినయ భాస్కర్ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి గాంచిన, దక్షి ణాది అయోధ్య గా పిలువబడే భద్రాచలం శ్రీ సీతారామచంద్రుల దేవాలయం, భక్తులు విశ్వాసం తో ఈ దేవుడిని వేడుకుంటారని,కోర్కెలు తీర్చే దేవుడిగా భద్రాద్రి రాముడికి పేరుంది అని అన్నారు, అలాగే గత ప్రభుత్వం కేసీఆర్ గారి హయాంలో తెలంగాణ రాష్ట్రం లో అనేక దేవాలయాలను అభివృద్ధి చేశారని, యాదాద్రి దేవాలయము ను ఒక గొప్ప




ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దారని కొనియాడారు, జై శ్రీరాం అని చెప్పి కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చింది అని, కానీ ఉత్తరప్రదేశ్ లో ఉన్న అయోధ్యా రామాలయం పైన వున్న శ్రద్ధ మన భద్రాద్రి రాముడి పై చూపుతలేరని అన్నారు, భద్రాద్రి రాములవారి గుడి గురించి గత పార్లమెంట్ సమావేశాలలో తీళిళీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు భద్రాది అభివృద్ధి అంశంపై పార్లమెంట్ లో మాట్లాడారని, కేంద్రాన్ని నిలదీశారని అన్నారు, ఇప్పటికైనా భద్రాద్రి పై నరేంద్ర మోడీ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే 1000 కోట్ల ప్యాకేజి ప్రకటించి భద్రాద్రి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలన్నారు, ఓట్ల కోసం రాముల వారిని వాడుకోకుండా. చిత్తశుద్ధితో రాములవారి ఆలయాలను అభివృద్ధి చేయాలని అన్నారు, దాస్యం వినయ భాస్కర్ తో పాటు వరంగల్ పశ్చిమ తీళిళీ కో ఆర్డినేటర్ పులి రజిని కాంత్, తీళిళీ రాష్ట్ర నేత, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, తీళిళీ నాయకులు బుద్దె వెంకన్న, మహేందర్ రెడ్డి, పోలపల్లి రామ్మూర్తి,కొక్కరకొండ అభిలాష్, రుద్రరాపు రాజు, సాయి భారత్,తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### ఎరువుల వ్యాపారి ఉరి వేసుకొని ఆత్మహత్య

మహదేవపూర్(కాటారం), మే 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినేపల్లి గ్రామానికి చెందిన మార్క రాజేందర్(37) అనే వ్యక్తి కాటారం మండలంలో ఫర్టిలైజర్ దుకాణం నిర్వహిస్తున్నట్లు మహదేవపూర్ పోలీసులు తెలిపారు. రాజేందర్ వద్ద రైతులు ఎరువులను తరువాత చెల్లిస్తానని చెప్పి ఉద్దెరకు తీసుకొని పోవడం జరిగిందని తెలిపారు. తద్వారా రాజేందర్ సుమారు రూ.20లక్షలు అప్పుపడి ఉండడం జరిగిందని తెలిపారు. దీంతో రాజేందర్ తీవ్రమైన మనస్థాపం చెంది గత నెల 28న ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తెలిపారు. కాగా శనివారం రాజేందర్ మహదేవపూర్ పరిసర ప్రాంతంలో గల అయ్యప్ప స్వామి గుడి ముందర గల మిషన్ భగీరథ ట్యాంకు వద్ద ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి భార్య స్రవంతి, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఈమేరకు రాజేందర్ భార్య మార్క స్రవంతి ఫిర్యాదు మేరకు మహదేవపూర్ ఎస్సై టి.శశాంక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### కోతుల గుంపును తప్పించబోయి ఆటో ఫల్టీ

#### ముగ్గురికి గాయాలు

బయ్యారం, ప్రభాత వార్త, మే 3.





మండలంలోని కొత్తపేట ప్రధాన రహదారిపై కోతిని తప్పించబోయి ఆటో పల్టీ కొట్టింది. దీనితో ఆటో నడిపిస్తున్న డ్రైవర్ అశోక్, ఈసం కోటయ్య ,టి. శ్రీనివాస్ కు గాయాలైనట్టు వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన ఆటో ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామం నుండి మహబూబాబాద్ కి వెళుతున్నట్లు 108 సిబ్బంది తెలిపారు.దీంతో స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేయగా 108 సిబ్బంది వాహనంలో వారిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా ఆటో పల్టీ కొట్టినట్టు మాకు ఎలాంటి పిర్యాదు రాలేదని తెలిపారు.

### ఖానాపురంలో దొంగల బీభత్సం

#### -ఇరు తులాల బంగారం, కేజి వెండి చోరి

ఖానాపురం, మే 3, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన గంద్రాతి వీరభద్రం కుమారుడు శ్రీనివాస్ ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు పడి ఇంట్లోని 20తులాల బంగారం మరియు కిలోన్నర వెండి దొంగలించారు.బాధితుడు మూడు రోజులక్రితం తిరుమల దర్శనానికి వెళ్లడంతో ఇంట్లో ఎవరులేరని తెలిసి దొంగలు ఈ గాతకానికి పాల్పడ్డారు.శనివారం ఉదయం దొంగతనం జరిగిన సంఘటన బాధితుని సోదరి గుర్తించి సమాచారం సోదరునికి అందించారు.స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కూల్స్ టీమ్‌ని రంగంలోకి దించి అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యార్థులకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మే 03 :

పదవ తరగతిలో మండలస్థాయి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన శ్రీ సత్యభాస్కర హైస్కూలు(మాంటిస్సోరి) విద్యార్థులు బండ్ల సత్యఅనిషినీ (585), అంచుమల్ల సిరి(583)లను ఎంఈవో స్వర్ణజ్యోతి శనివారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి ఉధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## నష్టం జరిగిన వెంటనే రైతులు వ్యవసాయాధికారులకు సమాచారం అందించాలి

**-జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్**

**-పంట నష్టం జరిగిన తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారులు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, వీస్తున్న గాలుల వలన జిల్లాలో అక్కడక్కడ ఉద్యాన పంటలకి నష్టం వాటిల్లడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం సమీపంలో గల మామిడి తోటలను పరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా మామిడి రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రేగొండ మండలంలోని రేపాక, బాగిర్తిపేటలో అరటి పంట సైతం నేలకు ఒరగడం జరిగిందన్నారు. మహదేవపూర్ ఉద్యాన శాఖ అధికారి వై.మణి మహాముత్తారం మండలంలోని పోలారంలో మునగ తోటను సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేయడం జరిగిందన్నారు. రైతులు ఉద్యాన పంటల పరంగా నష్టం జరిగిన వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు, వ్యవసాయ మండల అధికారులకు గాని, ఉద్యాన శాఖ అధికారులకు గాని సమాచారం అందించాలని సూచించారు.

## ఒక లక్ష 50వేల ఎల్ఓసి అందజేత

*కాటారం, మే 3, ప్రభాతవార్త*



కాటారం మడంలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన పప్పుల లక్ష్మికి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన విషయంలో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సహాయం కోసం మంత్రి శ్రీధర్‌బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1లక్ష 50వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు శనివారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు.

## మున్నూరుకాపు సంఘం నూతన గ్రామ కమిటి ఎన్నిక

*దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త*





మున్నూరుకాపు సంఘం నూతన గ్రామ కమిటి అధ్యక్షుడిగా గై రాజును కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో శనివారం మున్నూరుకాపు సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షునిగా శంకేషి మని, ప్రధానకార్యదర్శిగా కూస సుమన్, కోశాధికారిగా బట్టు బక్కయ్య, కమిటి సభ్యులు తొగరు ప్రవీణ్, తొగరు రవి, శంకేషి స్వామి, కామిశెట్టి రవి, బట్టు నాగరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గై రాజు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. సంఘాన్ని బలోపేతం చేసే విధంగా అహర్నిషలు పాటుపడుతామన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తొగరు వెంకటేశ్వర్లు, కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్, శంకేషి రమేష్, కొమ్మ లక్ష్మయ్య, సాంబరాజు రాములు, సాంబరాజు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి

**-తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస రావు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



టిఎన్‌జీఓ భూపాలపల్లి అధ్యక్షులు బి.రవి అధ్యక్షతన ఏప్రిల్ నెలలో పదవీ విరమణ పొందిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి తాడిషెట్టి శైలజ భూపాలపల్లి పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత సంవత్సరం నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు నెల వారీ పెన్షన్ తప్ప ఎలాంటి డబ్బులు చెల్లించడం లేదని, నూతన ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు దాటినా ప్రభుత్వం ఉద్యోగులు దాచుకున్న డబ్బులు కూడా చెల్లించడం లేదని, దానివల్ల ఉద్యోగులు ఆర్థికంగా మానసికంగా ఎంతో ఒత్తిడికి గురి అవవుతున్నారని, త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని అని తప్పని సరిగా ప్రతి ఉద్యోగి పాల్గొనాలని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ యల్ విజయలక్ష్మి ౹, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావులు శైలజని శాలువా, మెమెంటొతో సన్మానించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో అన్వర్ గారి ఆంకరింగ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్ రావు, కోశాధికారి ఉపెందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు, శ్రీరాంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోలా రాజేష్ గౌడ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది ఆంజనేయులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే తూకంలో మోసాలు

*దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త*

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను దూర ప్రాంతాలకు సరుకులను విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయని నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ దంజ్యానాయక్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో శనివారం ఐకేపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన సరుకుకు మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యమైన సరుకులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను అమ్మితే రవాణా ఖర్చులు అధికమవుతాయన్నారు. ఏగ్రేడ్‌కు 2320, కామన్ గ్రేడ్‌కు 2300 ఉంటుందన్నారు. రైతులు దళారుల భారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గుజ్జుల రాజ్‌కుమార్, ఏఈవో రాజేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, మాజీ సర్పంచ్ ఎర్ర యాదిరెడ్డి, నాగరాజు, కొనకటి లింగమూర్తి, స్వామి, శివాజీ, గ్రామ సంఘం అధ్యక్షురాలు బొల్లం సావిత్రి, సీసీ పద్మ, వీవోఏ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రిలో మహా అన్నదానం

**రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే**

**కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం**

**గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ గోవింద నాయక్**

*ములుగు, మే 3, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజున ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 400 మందికి భోజన ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఆపదలో ఆదుకునే వ్యక్తి, ప్రభుత్వ ఆసుపత్రికి 22 లక్షలతో అంబులెన్స్ కొనితెచ్చిన నాయకుడు లక్ష్మణ్ బాబు అని అన్నారు. ఎంతోమందికి సేవ చేశాడని అతని పుట్టినరోజు సందర్భంగా అన్నదానం మరియు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఇటీవల జరిగిన రజితోత్సవ మహాసభ విజయవంతం కావడమే నిదర్శనమని అన్నారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, జన్నారపు శీను, సత్యనారాయణ రావు, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, సీనియర్ నాయకులు వేల్పుల సత్యం, గడ్డమీద భాస్కర్, బుల్లెట్ ఓదెలు, ఆదిరెడ్డి, ముడుతనపల్లి మోహన్, మెరుగు సంతోష్, దూడబోయిన శ్రీనివాస్, నేరెళ్ల శంకర్, వాకుండోత్ రాందాస్, యువరాజ్, శ్రీధరపు సంతోష్, గజ్జి నగేష్, డిస్టిక్ సోషల్ మీడియా నాయకులు నాజర్, కోడపాక మహేందర్, బొమ్మినేని సురేష్ రెడ్డి, కో ఆప్షన్ మెంబెర్స్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న పార్టీ టీడీపీ

**-క్రియాశీల సభ్యత్వ కార్డుల పంపిణీలో పాల్గొన్న అందె భాస్కరా చారి**

*మహదేవపూర్(కాటారం), మే 3, ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా శనివారం మహదేవపూర్ మండలంకేంద్రం లో ఆ పార్టీ మంథని బాధ్యులు అందె భాస్కరాచారి గుర్తింపు కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వం పొందిన వారు ప్రమాదవశాత్తు మరణిస్తే టీడీపీ కార్యకర్తల సహాయ నిధి ద్వారా రూ.5లక్షల ప్రమాదభీమా ఇస్తుందన్నారు. అంతేకాకుండా వారి కుటుంబంలో 10సంవత్సరాల లోపు పిల్లలు ఉంటే వారిని డిగ్రీ వరకు యన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా చదివిస్తామన్నారు. అదేవిధంగా పెళ్ళీడు ఆడపిల్లలు ఉంటే వారి వివాహానికి పట్టు వస్త్రాలు, 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయని ఈనెల 5లోగా మండల, గ్రామ కమిటీల ఎన్నిక ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. అనంతరం అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఇంచార్జీల నియామకం ఉంటుందని అదేవిధంగా పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ నియామకం ఉంటుందని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా నిర్వహించే పార్టీ మహానాడు (ప్లీనరి)లోపు కమిటీలన్ని పూర్తవుతాయన్నారు. పెద్దపెల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మంథని బాధ్యులు అందె భాస్కరాచారి, ఐటీడీపి రాష్ట్ర నాయకులు వడ్లకొండ రాజశేఖర్, సీనియర్ నాయకులు డాక్టర్ మోరె సతీష్, నాగుల ధర్మయ్య, కారెం రాజయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

డాక్టర్ నాగబండి విద్యాసాగర్.
*పరకాల మే 3 (ప్రభాత వార్త)*




విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని డాక్టర్ నాగబండి విద్యాసాగర్ పేర్కొన్నారు.సాధన ఐడియల్ సొసైటీ మరియు శ్రీ అక్షర కంప్యూటర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 40 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని వి వి ఆర్ కాంప్లెక్స్ లో పొగాకుల రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగబండి విద్యాసాగర్, ఆహ్వానితులుగా పెరుమాండ్ల లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగబండ విద్యాసాగర్ మాట్లాడుతూ, మారుతున్న పోటీ ప్రపంచంతో విద్యార్థులు పోటీపడాలంటే విద్య తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని, కంప్యూటర్ పరిజ్ఞానము విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు, సాధన ఐడియా సొసైటీ "సమాజంలో ఎవరికైతే సహాయ సహకారాలు అవసరమో, వారిని గుర్తించి,వారి శ్రేయస్సుకై పలు శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని అభినందించారు.అనంతరం సాధన ఐడియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రవి మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి సాధన ఐడియల్ సొసైటీ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావించారు. రక్తదాన శిబిరాలు, వన మహోత్సవం, ఉచిత ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమాలు, రంగవల్లిక పోటీలు, మహిళలకు కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ వర్క్ లో శిక్షణ, బాలలకు ప్రతిభాపాటవ పోటీలు లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు .ఈ సంవత్సరం వేసవిలో విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలు పెంపొందించుకునే విధంగా 40 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. .శ్రీ అక్షర కంప్యూటర్స్ వ్యవస్థాపకులు లక్ష్మణ్ మాట్లాడుతూ అక్షరాస్యతతో పాటు కంప్యూటర్ నైపుణ్యాలు విద్యార్థులకు అవసరమని, ఈ కార్యక్రమాన్ని సాధన సొసైటీతో కలిసి 25 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న ప్రతిభ గల బీద విద్యార్థులకు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ బోధకులు బి అనుదీప్, సాధన ఐడియల్ సొసైటీ ఆర్థిక కార్యదర్శి సుద్దాల రంజిత్, కార్యవర్గ సభ్యులు పల్నాటి రాజేందర్, సభ్యులు నడిగొట్టు శంకర్, కడివెండి ప్రభాకర్, కొడకండ్ల శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## కేంద్రం నిర్ణయం.. రాహుల్ గాంధీ విజయం

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్
*పరకాల మే 3 (ప్రభాత వార్త)*



దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడతామని కేంద్ర క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విజయమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చెయ్యాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. దేశంలో చేపట్టే కులగణనలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కులగణనలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి తీరుతామని తమ అధి నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని చెప్పారు. రాహుల్ గాంధీ ఎత్తుకున్న కులగణన అంశం ప్రజల్లోకి వెళ్లడంతో కేంద్రం దిగివచ్చి కులగణన చేస్తామని ప్రకటించిందని పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో కులగణనకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రధాని మోది ఇప్పుడు కులగణనపై నిర్ణయం తీసుకున్నారంటే అది తమ నాయకుడు రాహుల్ గాంధీ విజయమని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన లోప భూయిష్టంగా ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

*శాయంపేట, మే 3, (ప్రభాతవార్త)*



గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన (దీడీగీ బిరీ) కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేసి ఉపాధి వైపు మళ్ళించే విధంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యుటవకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని 1830 ఏండ్లు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాను వినియోగించుకోవాలని సూచించారు.హైదరాబాద్ లో నాలుగు నెలలు వివిధ రంగాలలో ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి, ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణలో భాగంగా మండల పరిధిలో సుమారు 50 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నట్లు దీదీగీ బిరీ అధికారులు సునీల్, శ్రీనివాసరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్,చిందం రవి,దుబాసి కృష్ణమూర్తి,మారేపల్లి రాజు, కటయ్య,కుమారస్వామి పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఆబ్కారీ అధికారుల దాడులు

*పరకాల మే 3 (ప్రభాత వార్త)*



గుడుంబా స్థావరాలపై శని వారం ఆబ్కారీ అధికారుల దాడులు దాడులు నిర్వహించారు. పరకాల ఆబ్కారీ సీఐ తాతాజీ కథనం ప్రకారం నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన సున్నపు రాజేందర్ వద్ద గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన 800లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అలాగే పరకాల శివారులో రూట్ వాచ్ నిర్వహించి రేగొండ మండలం రామన్నగూడెం నుండి పరకాల కు గుడుంబా రవాణా చేస్తున్న , 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.పరారీలో ఉన్న ఆజీమిరా శివ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిఐ తాతాజీ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. అదే విధంగా గుడుంబా కాసే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని నాటు సారా అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా నివారణపై స్థానికులు అవగాహనా కల్పిస్తున్నామన్నారు.ఈ దాడుల్లో ఎస్ ఐ సులోచన, జ్యోతి ,సిబ్బంది లక్ష్మణ చారి, సమ్మయ్య, విజయకుమార్, దిలీప్, సత్తయ్యలు పాల్గొన్నారు

# కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

## ప్రజా సంఘాల డిమాండ్

*.శాయంపేట,మే 3, (ప్రభాతవార్త)*



కేంద్రం మావోయిస్టులతో ప్రజాస్వామ్యబద్ధంగా శాంతి చర్చలు జరపాలని శాయంపేట మండల ప్రజాసంఘాల నాయకులు వంగర సాంబయ్య,చింతల భాస్కర్,అంకేశ్వరపు ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో విలేకరులతూ మాట్లాడుతూ నక్సలైట్లను,శాంతి భద్రతలు దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో చర్చలు జరిపి ప్రజాస్వామ్యంలో మనిషి జీవించే హక్కును కాపాడాలని పేర్కొన్నారు.ఈ దేశంలో మూలవాసులైన ఆదివాసీలను అడవి నుండి బయటకు పంపే ప్రయత్నంలో మావోయిస్టుల పేరుతో మారణహోమం సృష్టించడం సరికాదని మండిపడ్డారు.గత ప్రభుత్వాలు ఆదివాసీల సంక్షేమం కోసం ఎన్నో అడవి హక్కుల చట్టాలను తీసుకొస్తే వాటిని బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కి ఆదివాసులపై యుద్ధాన్ని ప్రకటిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాలలో పోలీసులు వికృతి చర్యలకు పాల్పడుతున్నారని అటవీ భూములను,ఖనిజ సంపదను సంపన్నులకు దోచిపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మావోయిస్టు సమస్యను సామాజికపరమైన సమస్యగా గుర్తించి అసమానతలు తగ్గించి ప్రజలంతా ఒక్కటే అన్న భావనను తీసుకు వచ్చినప్పుడు ఆ సమస్యకు నిజమైన పరిష్కారం చూపినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. వెంటనే ప్రభుత్వం మావోయిస్టులు శాంతి చర్చలకు పూనుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## ఎమ్మెల్యే నాయిని ని కలిసిన హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు కొండ నాగరాజు

*మే 3, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

హౌసింగ్ బోర్డు కాలనీ ప్రత్యక్ష ఎన్నికలలో నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కొండ నాగరాజు, జనరల్ సెక్రటరీ గా గంగుల వినోద, కోశాధికారి గా శ్రీ దిబీ రవి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నాయిని వారిని అభినందించారు. ఈ సందర్భంగా కొండ నాగరాజు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యలు పరిష్కరించుటకు ఎమ్మెల్యే సహకారం కోరగా తప్పకుండా కాలనీ సమస్యలు పరిష్కరిస్తారని ఎమ్మెల్యే నాయిని హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు కొండ నాగరాజుకు హౌసింగ్ బోర్డ్ కమిటీకి భరోసా ఇచ్చారు. అనంతరం కొండ నాగరాజు హౌజింగ్ బోర్డు అంగన్వాడీ కేంద్రం నకు విచ్చేసిన సందర్భంగా అంగన్వాడి సభ్యులు హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు కొండ నాగరాజుని హౌసింగ్ బోర్డ్ కమిటీని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొండ నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీ సేవలు మరియు ఆరోగ్య సేవలు హౌజింగ్ బోర్డు కాలనీ ప్రజలకు పూర్తి స్థాయిలో అందించాలని, ఏమైనా సమస్యలు ఉన్న త్వరలోనే అందరూ సమావేశం ఏర్పాటు చేసుకుని పరిష్కరించుకోదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పి సరస్వతీ, హెల్త్ సూపర్ వైజర్ గోవర్ధన్, ఏఎన్ఎం సరోజ, హెల్పర్ స్వప్న, ఆశలు విజయ, ఉమా, సంధ్యా పాల్గొన్నారు.



# జూమ్ మీటింగ్ నిర్వహించిన డిఎం అండ్ హెచ్ ఓ



*ములుగు, మే 3, ప్రభాతవార్త :*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల లో పనిచేస్తున్న మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జూమ్!! మీటింగ్ నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో అందించే సేవలైన గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై, పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల సేవలు, కిషోర్ బాలికల సేవలు, కుటుంబ నియంత్రణ, సంక్రమిక వ్యాధులు, అసంక్రమిక వ్యాధులు మరియు మైనర్ ఎలిమెంట్స్ మొదలగు సేవలు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లోసేవలు పెంచాలని, అదేవిధంగా హెల్త్ మేలా కార్యక్రమంలో గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి, ఎండాకాలంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు ,గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ,లేనియెడల శాఖ పరమైన చర్యలు ఉంటాయని జూమ్ మీటింగ్లో డాక్టర్. గోపాలరావు తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ లైన్ లిస్టులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, అసంక్రమిక వ్యాధుల ప్రోగ్రాంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ మరియు సూపర్వైజర్స్ తో , కోఆర్డినేట్ చేసుకొని , జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపించాలని తెలిపారు. అదేవిధంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా, పిల్లలకు టీకాలు వేసిన తర్వాత వాటి వివరాలను శిశు ఆరోగ్యం పోర్టల్లో ఎంటర్ చేయాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. అదేవిధంగా తల్లీ ఆరోగ్యం మరియు పోషకాహార కార్యక్రమము , జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100!! చేయాలని , లక్ష్యాలు సాధించని సిబ్బందిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. పవన్ కుమార్ డెమో. సంపత్, ఎన్సిడి కోఆర్డినేటర్ వెంక రెడ్డి, డిడిఎం ప్రవీణ్, నిఖిల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలు

**కేక్ కట్ చేసి బాణా సంచాలు పేల్చిన కార్యకర్తలు**

**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి కి శుభాకాంక్షలు తెలిపిన**

**మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్**

*ములుగు, మే 3, ప్రభాతవార్త :*



మల్లంపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ అధ్వర్యంలో టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు పుట్టిన రోజు సందర్భంగా మల్లంపల్లి మండల కేంద్రమంలో పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి,బానసంచలు పేలుస్తు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చీదర సంతోష్, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు నారోజు హరినాద్,చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చోటమియ, సురేష్, జానిమియ,మనోహర్ స్వామి,యాకుబ్ పాషా,దేవేందర్,దేవనగర్ సీనియర్ నాయకులు,బోరాల రాజేశ్వరరావు,బైకాని రవిందర్ బొమ్మరవేని కుమార్,పొర్ల రాజ్ కుమార్,శీల సోమన్న మద్యవేని ప్రభాకర్, శ్రీనగర్ నాయకులు దేవేందర్,రుద్రాల రవిందర్, గౌస్ పల్లి ఎంపీటీసీ జన్నారపు శ్రీను అధ్యక్షులు యువరాజ్,బుట్ట రాజు,అశోక్,రాజేష్ ,రాజు ,గోపి,రషి,.రాంచంద్రపూర్ అధ్యక్షులు తుమ్మ విజయ్ పాల్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, సీనియర్ నాయకులు రాజమోళి,చాంద్ పాష..గుర్తురుతండ గ్రామ అధ్యక్షులు బానోత్ రవికుమార్,మురళి,యాకూభ్,సంతోష్,సురోష్ లు, లక్ష్మణ్ రావు గారి అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మెపా డైరీ ఆవిష్కరణ

**స్థానిక ఎన్నికలే లక్ష్యంగా**

**ముదిరాజ్‌లు ఐక్యతతో పని చేయాలి**

**ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం**

**అచ్చునూరి కిషన్ ముదిరాజ్**

*ములుగు, మే 3, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని మెపా జిల్లా కార్యాలయంలో మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్ అధ్వర్యంలో ఘనంగా మెపా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు, అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ విచ్చేసి డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ సంయుక్తంగా మాట్లాడుతూ మెపా అనేది విద్యా, ఉద్యోగ, సాధికారత కోసం స్థాపించమని, ఇందులో చేపలు పట్టే ప్రతి ముదిరాజ్ బిడ్డ, మరి ఏ ఇతర పనులు చేసే జాతి బిడ్డ లు , యువత అందరూ భాగస్వాములే అని తెలిపారు. అలాగే ముదిరాజ్ యువత, విద్యార్థుల సంక్షేమం కోసం మెపా ఎళ్ళవేళల పని చేస్తుందని, రాజ్యాధికారం కోసం జాతి బిడ్డలందరూ ఐక్యతతో పని చేయాలని, రానున్న స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజ్‌ఖిల జెండా ప్రతి గ్రామంలో ఎగరాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘు ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కూమార్ ముదిరాజ్, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, మెపా వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, మెపా టీమ్ సభ్యులు కుక్కల కౌశిక్ ముదిరాజ్, శ్రావణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే03 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ జెండాను ఆవిష్కరించారు. సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యమని అన్నారు. కార్మికుల హక్కుల సాధన సంస్థరక్షణే ధ్యేయమన్నారు. ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, అబ్దుల్ రవూఫ్, గొప్ప సుధాకర్, పొదిల రామకృష్ణ, ఎండీ షాబుద్దీన్, అశోక్, జోషి, శ్రీను, జయరాజు, అజహర్‌ఖాన్, మల్లిఖార్జున్‌రావు, మల్లేష్‌యాదవ్, రామారావు, దశరద్, సంతోష్, చరణ్, అభిలాష్, అక్రం, రవి, ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్, శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అందని కోడిగుడ్లు

**టెక్నికల్ ప్రాబ్లం తో పని చేయని ఫేస్ క్యాప్చర్**

**కోడిగుడ్లకు నోచుకోని బాలింతలు, పిల్లలు**

**సమస్యను పట్టించుకోని జిల్లా అధికారులు**

*ములుగు, మే 3, ప్రభాతవార్త :*



గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ఏ లక్ష్యంతో అయితే అంగన్వాడి కేంద్రాలను ప్రవేశపెట్టిందో ఆ లక్ష్యం నెరవేరడం లేదు. గత కొద్ది నెలలుగా సాంకేతిక కారణాల కారణంగా బాలింతలు, తల్లుల, తండ్రుల ఫేస్ క్యాప్చర్ కాకపోవడంతో వారికి కోడిగుడ్లు అందడం లేదు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్రమంతటా ఈ పరిస్థితి ఉందని ఇది ఒక ములుగు జిల్లాలోనే లేదని అంటూ దాటవేస్తున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ జిల్లా మంత్రి కావడం మనందరి అదృష్టంగా భావించవచ్చు. అయితే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను జిల్లా సంబంధిత అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలే వేసవికాలం గత నెల రోజుల నుండి విపరీతమైన ఎండలు ఉండడంతో బాలింతలు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాలింతలు రోజుకు నాలుగైదు సార్లు కోడిగుడ్ల కోసం కేంద్రానికి రావడం ఫేస్ క్యాప్చర్ కాకపోవడంతో కోడిగుడ్లు ఇవ్వలేమని అంగన్వాడీ టీచర్లు పేర్కొంటుండడంతో వారు తిరిగి వెళుతున్నారు. మండుటెండలో తమ పిల్లలను చంకలో ఎత్తుకొని అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లడం, ఫేస్ క్యాప్చర్ కాకపోవడంతో తాము తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని మహిళలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఇప్పటికైనా ఈ విషయంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాల్సి ందిగా పలువురు కోరుతున్నారు.

## ఘనంగా మండలంలో కాకుల మర్రి లక్ష్మణరావు

**జన్మదిన వేడుకలు**

*గోవిందరావుపేట; ప్రభాత వార్త.*

గోవిందరావుపేట మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి ములుగు జిల్లా ఫ్లోర్ లీడర్ మ తుమ్మల హరిబ హరిబాబు ఆదేశాల మేరకు, మండల నాయకులు కార్యకర్తలు, శనివారం ములుగు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు 53వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇటువంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజల యొక్క అభివృద్ధి కోసం లక్ష్మణ్ రావు ఎల్లవేళలా తమ వంతు కృషి చేయాలని తుమ్మల హరిబాబు మాట్లాడం జరిగింది. బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లాకావత్, నరసింహ నాయక్,మాజీ ఎంపీటీసీ ఆలూరు శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ భూక్య దేవానాయక్, మాజీ ఉప సర్పంచ్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు ఎండి బాబర్, జాలిపర్తి రామారావు, కీర్తి రవి మునగాల వెంకన్న, కందాల ఇంద్రారెడ్డి, బొబ్బ కోటయ్య చౌదరి, చింతల నర్సి రెడ్డి, సన్నగుండ్ల వెంకటేశ్వర్లు,తాటికొండ శ్రీనివాసాచారి,ముతుకూరి వెంకట్రామయ్య, శ్రీనివాసరావు, గూడెం వంశీకృష్ణ, బి ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పైనుంచి పడి బాలుడు దుర్మరణం,,,!!

**ఊరట్టంలో జరిగిన దుర్ఘటన ఎం జి ఎంలో**

**చికిత్సపొందుతు మృతి**

**పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్ర త్తని పోలీసుల సూచన**

**ఊరట్టం గొత్తెకోయగూడెంలో విషాదం**

*తాడ్వాయి ప్రభాతవార్త మే 03*

మండలంలోని ఊరట్టం గొత్తెకోయగుంపులో విషాదం చోటుచేసుకుంది. దబ్బకట్ల చంద్రయ్య కుమారుడు మహేష్ తొపాటు ఆ గూడెంలో మరి కొందరు చెట్లకింద ఆడుతున్నారు. పక్కింటి వ్యక్తి ట్రాక్టర్ ను చెట్టుకింద ఆపాడు. పొలం పనులకు వెల్లారు. ఈక్రమంలో పిల్లలు ఆడుతూ దబ్బకట్ల మహేష్ అనే బాలుడు ట్రాక్టర్ ఇంజన్ పైకి ఎక్కి కూర్చున్నాడు. దాగుడు మూతలు ఆడుతున్న క్రమంలో అదుపుతప్పి ట్రాక్టర్ పైనుంచి కిందపడ్డాడు. ఈవిషయాన్ని ఆడుతున్న మిగతాపిల్లలు చూసి చంద్రయ్య ఇంటికి వెల్లిచెప్పారు. కుటుంబ సభ్యులు వచ్చిచూడగ తలకుబలమైన గాయం తగిలి స్రృహకోల్పోయాడు వాహనంలో వరంగల్ ఎం జి ఎం కు తరలించి వైద్యులు చికిత్స చేస్తుండగా మృతిచెందాడు. దబ్బకట్ల చంద్రయ్యకు ఇద్దరు కుమారులు బార్య ఉన్నది. కూలినాలిచేస్తూ జివిస్తున్నారు. చిన్నవయస్సు లో కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు రోదించసాగారు. గొత్తెగూడెంలో విషాదచాయలు నెకొన్నాయి. పిల్లల పట్లుతల్లిదండ్రులు జాగ్రత్తగక ఉండాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిసూచించారు. వేసవిసెలవులు అయినందున పిల్లలు ఇంట్లో గాని భయటగాని ఆడుకునే సమయంలో ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాణాలు పోయిన తర్వాత ఎవరు ఏమిచేయలేరని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్లి జరుగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ఊరట్టం ,గొత్తెకోయగూడెం తోపాటు మండలంలోని మిగతా గ్రామాలలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై కోరారు.

# అంతులేని అభిమానం



## ములుగు జిల్లా వ్యాప్తంగా లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు

## కేక్ కటింగ్, బాణాసంచాలు పేల్చడం, అన్నదాన కార్యక్రమాలు

ములుగు/గోవిందరావుపేట/మంగపేట/తాడువాయి : టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు ములుగు జిల్లా వ్యాప్తంగా శనివారం ఆయా మండలాల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి కాకలమర్రి లక్ష్మణ్ బాబు నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, ఆపత్కాలంలో కార్యకర్తలకు చేయూతన అందిస్తున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లక్ష్మణ్ బాబు జన్మద్నిన సందర్భంగా ములుగు, మల్లంపల్లి, గోవిందరావుపేట, మంగపేట, తాడువాయి తదితర మండలాలలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం, బాణ సంచాలు పేల్చుడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మల్లంపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాలెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తాడువాయి మండలంలోని మేడారంలో లక్ష్మణ్ బాబు జన్మద్నిన సందర్భంగా మండల అధ్యక్షులు దుండగుల మల్లయ్య ఆధ్వర్యంలో వన దేవతలకు పూజలు నిర్వహించారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు ఆదేశం మేరకు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అలాగే మంగపేట మండలంలో మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ జన్మదిన వేడుకల్లో ములుగు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గోవింద నాయక్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, తోట రమేష్, మల్లూరు దేవస్థానం చైర్మన్ నూతల గంటి ముకుందం, గోవిందరావుపేట మండలానికి చెందిన మాజీ సర్పంచ్ దేవనాయక్, ఉపసర్పంచ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి బాబర్, నాయకులు కీర్తి రవి, వెంకన్న, రామారావు, నర్సి రెడ్డి, మేడారం మండలానికి చెందిన సీనియర్ నాయకులు రఫిక్, మాజీ సర్పంచుల ఫోరం నాయకురాలు గడ్డం అరుణ, జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి, గజ్జల నరసయ్య, సత్యం, శివరాజ్, ములుగు మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, జన్నారపు శీను, సత్యనారాయణ రావు, కవంపల్లి బాబు, వేల్పుల సత్యం, బుల్లెట్ ఓదెలు, ముడతనపల్లి మోహన్, మెరుగు సంతోష్, శ్రీనివాస్, ఆదిరెడ్డి, మల్లంపల్లి మండలానికి చెందిన నాయకులు మాచర్ల ప్రభాకర్, చీదర సంతోష్, నారోజు హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, చోటేమియా, సురేష్, స్వామి, జానిమియా, యాకుబ్ పాషా, మాజీ ఎంపిటిసిలు జన్నారపు శ్రీను, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఛిద్రమవుతున్న యువమైనర్లే డ్రైవర్లు

## గుట్కా, పాన్ మసాలకు యువత బానిస

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): నేటి బాలలే రేపటి పౌరులు.. కానీ నేటి బాలలే కొన్ని చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారు.. కొన్ని మత్తు పదార్థాలకు, ర్యాష్ డ్రైవింగ్ లకు బానిసలై జీవితాన్ని పాడుచేసుకుంటున్నారు. ఈ రోజుల్లో మత్తు పదార్థాలు అనేది ఒక సామాజిక సమస్య. ఇది చాలా మంది యువకుల జీవితాలను ప్రభావితం చేస్తోంది. చాలా మంది యువకులు మాదకద్రవ్యాల వినియోగం వల్ల తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మండలంలోని గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం,






మానసిక ఆరోగ్యం మరియు సామాజిక సంబంధాలు దెబ్బతింటున్నాయి..మైనర్లే డ్రైవర్లు..గ్రామంలోని యువత చాలా మంది మైనర్ డ్రైవర్లు పెడదారిన పడుతున్నారు. మైనర్లే డ్రైవర్లుగా చెలామణి అవుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పల్లెదారుల్లో అతివేగంతో వాహనాలు నడుపుతున్నారు. ఈ రోజుల్లో డ్రైవింగ్ ఒక ఫ్యాషన్ గా భావిస్తున్న యువత లైసెన్సు లేని మైనర్లు ఎంతో మంది గ్రామాల్లో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. భయం చెప్పాల్సిన తల్లిదండ్రులే పిల్లల చేతికి బైకులు, ఇతర వాహనాలు ఇచ్చి సపోర్ట్ చేస్తు ఆనందాన్ని పొందుతున్నారు. దాంతో గ్రామాల్లో రోడ్డుపై నడవాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఈ రోజుల్లో బైక్ లేనిదే ఇల్లు లేదు. అలాంటి బైకులు మైనర్లకు ఇచ్చి తల్లిదండ్రులు తప్పు చేస్తున్నారు. ప్రతి పనికి ఇంట్లో మైనర్లకు బైక్ ఇచ్చి బయటికి పంపిస్తున్నారు. మైనర్లుగా ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లు మాత్రం ఒక రేంజ్ లో డ్రైవింగ్ చేస్తున్నారు. తమకు ఎవరు అడ్డు అదుపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు. కొంత మంది డ్రైవర్లు మాత్రం అతి వేగంగా నడుపుతూ, తమకంటూ ఒక బాధ్యత లేనట్టుగా వ్యవహరిస్తూ డ్రైవింగ్ లో దర్శనమిస్తున్నారు. గుట్కాలకు యువత బానిమండలంలో నిషేధిత గుట్కాలు, పాన్ మసాలా, మద్యపానం, ధూమపానం మహమ్మారికి మండలంలోని యువత బానిసలై నీరుగారిపోతున్నారు. యువత సరదాగా ప్యాషన్ గా అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్, మద్యపానం, ధూమపానం, గుట్కా, పొగాకు వంటి వాటిని అలవాటు చేసుకుని అనారోగ్యాలపాలైతే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్క మైనర్ యువకులకు గుట్కా, పాన్ మసాలా, ధూమపానం ఒక వ్యసనంగా మారింది. ఒకరికి ఉండే అలవాటు మరొకరికి తీవ్రంగా పాకింది. ఇలాంటి వ్యసనాలను కట్టడి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకున్నారు.

### రాజకీయాల్లో యువత రాణించాలి

**కన్నెబోయిన వీరెందర్, గ్రామస్తుడు**



గ్రామంలో ఉం డే యువకులు రాజకీయా లపై దృష్టి సారించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యువత ముందుం డాలని, మద్య పానం, ధూమ పానం నిషేధిత గుట్కాలు, పాన్ మసాలాలకు దూరంగా ఉండాలని, యువతలు దేశానికి రక్షణగా ఉంటూ దేశాన్ని సంరక్షించుకునేలాగా నడుచుకోవాలి.

### గుట్కాలకు యువత దూరంగా ఉండాలి

**మేకల రాజేష్, గ్రామస్తుడు**



గుట్కా, పాన్ మసాలా, మద్య పానం, ధూమపానం లాంటి వాటికి యువత దూరంగా ఉండాలి. యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ఇలాంటి చెడు అలవాట్లకు బానిసలుగా మారి మంచి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. ప్రతి ఒక్క యువత తమ కుటుంబానికి ఎల్లవేళలా రక్షణగా ఉండాలి తప్ప దురలవాట్ల వల్ల బానిసలుగా మారి కుటుంబానికి భారంగా మారవద్దు.

# ఏటూర్‌నాగారం వార్త

# కలెక్టర్ ను విమర్శించడం సరికాదు

## మంత్రి సీతక్కను బదనాం చేస్తే సహించేది లేదు

మంగపేట మే3, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని గొల్లగూడెంలో ఇసుక క్వారీ నిర్వహణ కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు విషయంపై రమణక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ ను విమర్శించడం సరికాదని రెండు ఊర్ల మధ్య వున్నా గొడవను కలెక్టర్ ఎంక్వైరి చేపిస్తున్నారు అని రమనక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని రమణక్కపేట ఏర్పాటు చేసిన విలేఖలు సమావేశంలో ఆ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు మాట్లాడుతూ భూభారతి, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలపై అధికారులు ఉంటే కావాలనే కలెక్టర్ పై బురద చల్లడం సరికాదన్నారు. ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి సీతక్కకు ప్రజల్లో మరింత ఆదరణ వస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలనే మంత్రి సీతక్కపై కూడా పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ పై ఆరోపణ చేసే వారు తమ స్థాయి ఏంటో తెలుసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ పై, మంత్రి సీతక్క పై ఆరోపణ చేసిన బీఆర్ఎస్ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో బి ఆర్ఎస్ నాయకుల మొక్కులు,,!!

## కాకులమారి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు

## మండలవ్యాప్తంగా స్విట్ల పంపిణి, మండలకమిటి ఆద్వర్యంలో కార్యక్రమం.

తాడ్వాయి ప్రభాతవార్త మే 03 .

మేడారంలో బి ఆర్ ఎస్ నాయకులు మొక్కులు సమర్పించారు. మండలంలోని మేడారాన్నీ బి ఆర్ ఎస్ మండల అద్యక్షులు దండుగుల మల్లయ్య ఆద్వర్యంలొ మండలనాయకులు సమ్మక్క సారలమ్మ దేవతలకు పూజలుచేశారు. బి ఆర్ ఎస్ కు అధికారంలోకి రావాలని కోరారు ప్రజల ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. జిల్లా అద్యక్షుడు కాకులమారిలక్ష్మణ్ బాబు జన్మదినం వేడుకలను మండల వ్యాప్తంగా నిర్వహించడం ఎంతొసంతోషంగా ఉందన్నారు. పెద్దమనుసు గల ఆవ్యక్తి కి పదికాలాపాటు ఆరోగ్యంగా జీవించాలని దేవతలను వేడుకున్నారు. ఈసందర్లంగా మేడారం, నార్లాపురం, ఏరియాల్లొ, గ్రామాలవారిగా స్వీట్లపంపిణి చేశారు ఈకార్యక్రమంలొ సీనియర్ నాయకులు రఫీక్, మాజి సర్పంచుల పోరం మండల నాయకురాలు గడ్డం అరుణ, నార్లాపురం నాయకుడు శివరాజ్, జీల్లాసీనియర్ నాయకుడు పత్తిగోపాల్ రెడ్డీ, గజ్జెల నర్సయ్యా, స్వీట్లపంపిణిలొ, జి,డి,బాబు ,కాల్వపెల్లిసత్యం తదితరులు. మండల వ్యాప్తంగ స్విట్ల పంపిణి!! మండలం పరిది గ్రామాలలొ కాకుల మర్రి జన్మదిన స్వీట్లపంపిణి చేశారు. కాటాపురం, బీరెల్లి, లింగాల, బయ్యక్కపేట,తాడ్వాయి మంలకేంద్రంలొ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓ పండుగ వాతావరణం సంతరించుకుంది. మండలవ్యాప్తంగా జిల్లా అద్యక్షడి జన్మదిన వేడుకలను నిర్వహించడం పదేండ్ల కాలంలొ ఇదేప్రథమం గానీర్వహించారు.

# సర్కారు నిరక్ష్యంతోనే రైతులకు తీరని నష్టం

-విపత్తుపై పాలకులకు ముందుచూపు లేదు

-మాయిశ్చర్ పేరుతో కాంటాలు ఆలస్యం చేసిండ్లు

-ఎకరాలకు రూ.50వేలు నష్టపరిహారం అందించాలే

-ఈ ప్రాంత రైతులపై మంత్రికి చిత్తశుద్ధి లేదు

-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



*మహదేవపూర్(కాటారం), మే 3, ప్రభాతవార్త*

ప్రజాపాలన పేరుతో పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకుల నిరక్ష ్యం మూలంగానే రైతులకు తీరని నష్టం వాటిల్లిందని, అకాల వర్షానికి పంట నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షంతో తడిసిన ధాన్యంను ఆయన పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనేక కష్టాలను ఎదుర్కొంటూ పుట్టెడు పెట్టుబడులతో సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో చేజారి పోతే ఎంత బాధ ఉంటుందో పాలకులు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఈ సీజన్‌లో అకాల వర్షాలు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదిహేను ఇరువై రోజుల క్రితం కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తే మాయిశ్చర్ రాలేదంటూ కాంటాలు పెట్టకపోవడం మూలంగానే ఇంత పెద్ద మొత్తంలో నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం జరిగితే అడిషనల్ కలెక్టర్ వచ్చి చూసివెళ్లాడే కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాపుదనపోళ్ల మీటింగ్‌లకు పోయి కాపుదనం కుటుంబంలో పుట్టకపోయినా మీ గురించి ఆలోచన చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఈనాడు రైతులకు కన్నీటి పర్వంతమవుతుంటే పట్టించుకోడా అని ప్రశ్నించారు. ఆనాడు తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పారని, కానీ ఇప్పుడు ధాన్యం తడిసిందని రైస్ మిల్లుల వద్ద దించుకోవడం లేదని, బస్తాలు దించుకోకపోతే రైతులతో కలిస రైస్ మిల్లును ముట్టడిస్తామన్నారు. నియోజకవర్గంలోని గరీబోళ్లే ఓట్లు వేస్తే 40ఏండ్లుగా అధికారంలో ఉంటూ కనీసం ప్రజల గురించి ఆలోచన చేయడం లేదని, ఓట్లు వస్తే నోట్ల సంచులతో వచ్చి గెలువచ్చనే ఆలోచన మానుకోవాలన్నారు. హైదరాబాద్‌లో నాలుగు ఆఫీస్‌లు ప్రారంబించి దోపిడి చేస్తున్నారని, దోపిడి చేసిన దాంట్లో కొంతైనా పేద ప్రజలకు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా శ్రీపాద ట్రస్ట్ పేరున పంట నష్టపోయిన రైతులకు పదివేల చొప్పున అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తండ్రి ఆశయాలంటూ పదపదే మాట్లాడే ఎమ్మెల్యే తన తండ్రి ఆశయాలేంటో చెప్పాలని, ఆ ఆశయాలు పేద ప్రజల గురించే అయితే అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున ఇప్పించి ఆదుకోవాలన్నారు. మండలంలో ఇంత పెద్ద విపత్తుకు ప్రభుత్వంతోపాటు అధికారులు, పాలకులే కారణమని, స్థానిక పీఏసీఎస్ చైర్మన్ ఒక రైతు బిడ్డగా ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా కనీసం రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చే కమీషన్‌లు మీ కోసం కాదని, రైతులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు వినియోగించాలని ఆయన హితవు పలికారు. ప్రజా ప్రభుత్వమని, వందేళ్ల చరిత్ర ఉందని గొప్పలు చెప్పుకోవడం కాదని, ఇలాంటి విపత్తు జరిగితే రైతులకు అండగా నిలిచి భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు. నిత్యం ముఖ్యమంత్రి పక్కనే కూర్చుంటూ అనేక సలహాలు ఇచ్చే మంత్రి ఇక్కడి ప్రజల గురించి ఆలోచన చేయకపోవడం బాధాకరమని, ప్రజలకు ఉపయోగపడని పదవులు ఎందుకని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి అండగా నిలుస్తామని, ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు సరైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి దుర్గామాత ఉత్సవాలు

-మూడవ వార్షికోత్సవ పండుగ

*రఘునాథపల్లి, మే 3 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండల కేంద్రంలో ఆదివారం నుండి దుర్గామాత మూడవ వార్షికోత్సవ పండుగను వైభవంగా నిర్వహించేందుకు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రెండు మూడు రోజులు పండుగ జరుగుతుందో లేదో అనే విధంగా చిరు వ్యాపారులతో డబ్బాలు తొలగించకపోవడంతో స్థానిక సీఐ ఎడబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ నేపథ్యంలో గ్రామ ప్రజలతో శనివారం రేణుకఎల్లమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మరుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్ మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవి నేపథ్యంలో గతవారం రోజుల నుండి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కలుస్తూ పండుగను విజయవంతం చేసేందుకు శ్రమించారు. పండుగ జరుగుతుందా లేదా అనేవిధంగా ప్రజలు చర్చిస్తుండగా పోలీసులు ప్రత్యేక చొరవతో పండుగ ఏర్పాట్లను చేశారు. రేపు ఆదివారం నుండి గురువారం వరకు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం బొడ్రాయికి నీరు పోయడం, సోమవారం ఎల్లమ్మ దేవతకు పుట్ట కమ్మడం, మంగళవారం ఎల్లమ్మ, జమాదాగ్నిల లగ్గం, అనంతరం బోనాల, బుధవారం శ్రీ దుర్గామాత బోనాల, గురువారం దుర్గామాతకు బలి కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోకల శివకుమార్, భాష్మియా, పోరెడ్డి రాఘవరెడ్డి, రాములు, వెంకట్ రెడ్డి, గుండా వెంకటయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభం

-విద్యాధికారి అనురాధ

*నల్లబెల్లి, మే 3, ప్రభాతవార్త*



మండలంలోని జడ్పిహెచ్ఎస్ నల్లబెల్లి, మేడపల్లి, నందిగామ, పాఠశాలలు వేసవి శిక్షణా శిబిరానికి ఎంపికైనట్లు ఈ నెల 5 నుండి శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ సంవత్సర కాలమంతా పుస్తకాలతో కుస్తిపట్టి మానసిక ఒత్తిడికి విద్యార్థులు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో సమయం వృదా చేయకుండా సద్వినియోగం చేసుకోవడానికి సెల్‌ఫోన్‌లకు అతుక్కుపోకుండా సమయాన్ని తమకు ఇష్టమైన రంగాల్లో గడపడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ వరంగల్ జిల్లాలో 50 ఉన్నత పాఠశాలలను వేసవి శిక్షణా తరగతుల కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నల్లబెల్లి మండలంలోని మూడు సెకండరీ పాఠశాలలను ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సంవత్సరం మే 5 నుండి 19వ తేది వరకు 15 రోజులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఈ శిక్షణా శిబిరం తరగతుల్లో ఆటలు, నృత్యాలు, చిత్రలేఖనం, పెయింటింగ్, కరాటే, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి వివిధ రంగాలలో నిష్టాతులైన ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారని దీని కోసం ఆయా పాఠశాలల్లోని నేడు అనగా ఆదివారం 4వ తేది ఆయా విభాగాలలోని ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తులు నింపి ఇవ్వాలని ఆమె కోరారు. బాలబాలికలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన స్నాక్స్ ఇవ్వబడుతుందన్నారు. విద్యార్థులు వారికి నచ్చిన రంగాలను ఎన్నిక చేసుకోవచ్చుని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలతో పాటు ఇతర పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సైతం అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

**-ఇన్‌స్ట్రక్టర్‌లు కావలెను...:**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలకు సంబందించిన స్పోకెన్ ఇంగ్లీష్ కరాటే వివిధ క్రీడలు నృత్యాలు, పాటలు, టైలరింగ్, చిత్రలేఖనం, అల్లికలకు సంబంధించి విద్యార్థులకు నేర్పేందుకు ఆయా రంగాలలో నిష్టాతులుగా అనుభవంతో ఉన్న ఇన్‌స్ట్రక్టర్లు ఈ శిబిరానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. ఒక్కొక్క ఇన్‌స్ట్రక్టర్‌కు 15 రోజులు శిక్షణ ఇచ్చినందుకు గాను ప్రభుత్వం నుండి రూ.3వేల పరితోషకం లభిస్తుందని ఆమె తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 5వ తేదిలోపు సూచించిన విధంగా దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు.

## మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

-ప్రిన్సిపాల్ జ్యోతి

*చెన్నారావుపేట, మే 3, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాబాద్ మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్.జ్యోతి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలోని ఇంగ్లీషుమీడియం ఎంపిసి, బిపిసి, ఎంఇసి, సిఈసి గ్రూప్‌ల్లో అడ్మీషన్లు ఉంటాయన్నారు. ఒక్కో గ్రూప్‌లో 40మంది చొప్పున విద్యార్థులకు ప్రవేశం ఉంటుందన్నారు. ఈ నెల 5 నుండి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. 22న దరఖాస్తు విద్యార్థుల జాబిత ప్రకటణ ఎంపికైన వారికి ఈ నెల 27 నుండి 31 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్లు ఉంటాయన్నారు. అనంతరం జూన్ 2 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సర తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. అమీనాబాద్ మోడల్ కళాశాలలో అన్ని రకాల వసతులు, నాణ్యమైన విద్య అందుబాటులో ఉన్నందున గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# ఎర్లీ బర్డ్ ను సద్వినియోగం చేసుకోండి

**వరంగల్ నగర మేయర్ గుండు**

**సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ఎర్లీ బర్డ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏడవ తేదీ వరకు గడువు పొడిగించినందున ప్రాపర్టీదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడేతో కలసి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5!! రిబేట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై సమీక్షి ంచి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎర్లీ బర్డ్ ద్వారా ఆస్తి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేట్ పొందవచ్చు అని, ఇప్పటివరకు బల్దియా వ్యాప్తంగా 25 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను వసూలు అయిందన్నారు. ఇంక మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నగర ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని కోరారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షి స్తూ ప్లాట్ల క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించు గడువు నేటితో ముగుస్తుందని, ఇప్పటివరకు 30,500 మంది ప్లాట్ల క్రమబద్ధీకరణకు 170 కోట్ల రూపాయల ఫీజు చెల్లించారని తెలిపారు. అధికారులు ఫీజులు చెల్లించిన వారికి త్వరితంగా క్రమబద్ధీకరప్రొసీడింగ్లు జారీ చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శుక్రవారం హైదరాబాద్లో హీట్ వేవ్ పై తీసుకోవాల్సిన చర్యలపై ఏక్షన్ ప్లాన్ విడుదల చేసి ఆదేశించిన విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ అన్నారు. వేసవిలో పెరుగుతున్నఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షి ంచుకునేందుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని మేయర్ అధికారులను కోరారు. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పుల దృష్ట్యా ఇప్పటికే నగరవ్యాప్తంగా చలివేంద్రాలు, ముఖ్య కూడళ్ల వద్ద గ్రీన్ షెడ్లు బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి తోడుగా కుక్కలకు, పక్షులకు నీతి తొట్టెలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధిక ఉష్ణోగ్రత వల్ల ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అందుకుగాను కమర్షియల్ కాంప్లెక్స్ సెల్లార్లలో నిర్మాణాలు లేకుండా చూడాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఎలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని టపాకాయలు తయారు కేంద్రాల వద్ద, ఎక్కువ గన్నీ బ్యాగులు ఉన్నచోట్ల, ప్లాస్టిక్ సామాగ్రి అధికంగా ఉన్న ప్రాంతాల్లో నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి రెడ్ మార్క్ స్టిక్కర్ వేసి వర్షాకాలానికి ముందే ఆయా శిథిల గృహాలను తొలగించేలా ప్రణాళిక బద్దంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని డిఎఫ్ ఓ ను ఆదేశించారు. జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే మాట్లాడుతూ సమన్వయంతో ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షి ంచుకునేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్లీ బర్డ్ ద్వారా పన్ను పై 5 శాతం రిబేట్ అవకాశం ఈ నెల 7వ తేదీతో ముగిస్తున్నందున ఆస్తి పన్ను చెల్లింపుదారులు చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జొనా, ఉప కమిషనర్లు ప్రసన్న రాణి, జి ,రవీందర్, డీఎఫ్ఓ శంకర్ లింగం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ భద్రకాళి అమ్మవారికి మేయర్ ప్రత్యేక పూజలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



శ్రీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవములు 2025 కార్యక్రమం లో భాగంగా శనివారం భద్రకాళి దేవస్థానం వరంగల్ యందు నిర్వహించిన కళ్యాణ బ్రహ్మోత్సవములో వరంగల్ మేయర్ గుండు సుధారాణి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్యతో కలిసి పాల్గొని ప్రభుత్వం తరఫున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రములు సమర్పించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న మేయర్ కలెక్టర్ లకు ఆలయ అర్చకులు అధికారులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.

## మండలంలో జిల్లా వైద్యాధికారి పర్యటన

*నడికూడ, మే 3,ప్రభాతవార్త:*



నడికూడా మండల గ్రామాల్లో శనివారం జిల్లా ఆరోగ్య వైద్య అధికారి శ్రీనివాస్ పర్యటించారు..ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసం లో ఆశా కార్యకర్తలు గ్రామా గ్రామాన సస్పెక్ట్ లెప్రసీ కేసులు, తెల్ల మచ్చలు గలవారిని గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేశారు. అట్టి కేసులను పరీక్ష చేసేందుకు జిల్లా స్థాయి అధికారుల బృందం గ్రామాల్లో పర్యటిచడం జరిగింది. అందులో భాగంగా నడికూడ, చర్లపల్లి గ్రామాల్లో పర్యటించి అనుమానస్పద మచ్చలు గల వారిని పరీక్షి ంచినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెల్లమచ్చలు రాగి వర్ణం గలవు, స్పర్శ కోల్పోయి వున్న మచ్చలు, అట్టి తెల్ల మచ్చల పై వెంట్రుకలు రాలి పోయి ఉండడం మరియు గిచ్చుతే నొప్పి లేకుండా వుండే మచ్చలు అనుమానస్పదా లెప్రసీ వ్యాధి గా భావించి వెంటనే గ్రామాలోని ఆశ లేదా ఏ ఎన్ ఎమ్ గారిని కానీ లేక స్థానిక పి హెచ్ సి రాయపర్తి వైద్యధికారిణి సంప్రదించి సలహాలు మరియు తగు చికిత్స పొందాలని కోరారు. వైద్యాధికారులు ఇట్టి విషయం పై శ్రద్ధ వహించి ప్రజలు లెప్రసీ వ్యాధి భారిన పడకుండా తమ వంతు కృషి చేయాల్సిందిగా కోరారు. హెల్త్ ఎక్స్టెంషన్ ఆఫీసర్ మరియు ఏ ఎన్ ఎమ్ లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన కన్నం లాస్య

*శాయంపేట,మే 3, (ప్రభాతవార్త)*



విద్యార్థులు అత్యంత చిన్న వయసులో అపారమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తుంటారు. వారి అద్భుతమైన ప్రతిభ ఎవరినైనా ఆశ్చర్యంలో ముంచెత్తడం మే కాక కట్టిపడేస్తాయి. అంతేగాక వాళ్ళని చూడగానే పిట్ట కొంచెం కూతగనం అనే సామెత గుర్తుకు రాక మానదు. అలాంటి ప్రతిభాపాటాలను ప్రదర్శిస్తోంది ఈ విద్యార్థిని. ఈ విద్యార్థిని చిన్నవయసులో కూచిపూడి నృత్యం చేసి శభాష్ అనిపించుకుంటుంది. శాయంపేటకు చెందిన కన్నం చంద్రశేఖర్ పార్వతీల కుమార్తె కన్నం లాస్య 2023 న జరిగిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షణ సంస్థ కృషి నృత్య అకాడమీ వారు నిర్వహించిన 4218 మంది ప్రదర్శించిన కూచిపూడి నృత్యంలో భాగంగా కన్నం లాస్యకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించి. ఈ అవార్డు రవీంద్ర భారతి మినీ హాల్లో తెలంగాణ భాష సంస్కృతి సంచాలకులు మామిడి హరికృష్ణ ద్వారా ఈ అవార్డు అందుకున్నారు.

## 5వ తేదీ నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు

*నడికూడ, మే 3,ప్రభాతవార్త:*

భూభారతి రెవెన్యూ సదస్సులు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నడికూడ మండలంలోని గ్రామాలలో 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఒక్కో రోజు ఒక్కో గ్రామంలో రెండు టీములుగా నిర్వహించనున్నట్లు నడికూడా తహసిల్దార్ నాగరాజు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెవిన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యలపై అప్లికేషన్లు తీసుకోబడునని తెలిపారు. భూ సమస్యలపై అన్ని ఆధారాలతో అప్లికేషన్ చేసుకుంటే ఎంక్వయిరీ చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నడికూడా మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవిన్యూ సదస్సు షెడ్యూల్ వివరాలు 5 వ తేదీ చౌటుపర్తి (గ్రామపంచాయతీ లో ), ధర్మారం ( గ్రామపంచాయతీలో )6వ తేదీ ముస్తాలపల్లి ( గ్రామపంచాయతీ ), సర్వాపూర్ ( గ్రామపంచాయతీ )7వ తేదీ పులిగిల్ల( గ్రామపంచాయతీ, కౌకొండ ( గ్రామపంచాయతీ )8వ తేది చర్లపల్లి ( గ్రామపంచాయతీ, నడి కూడా ( జెడ్ పి ఎస్ ఎస్ )9వ తేదీ నార్లాపూర్ ( గ్రామపంచాయతీ ), రాయపర్తి ( గ్రామపంచాయతీ )10 తేదీ వరికోల్ ( గ్రామపంచాయతీ), కంటాత్మకూర్( గ్రామపంచాయతీ )

## గూగులోతు కమలబాయికి మహిళా నాయకులు ఘనంగా సన్మానం

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*




మండల కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ మహిళా విభాగం నాయకులు. తెలంగాణ మహిళా వింగ్ చైర్మన్ కమల భాయిని ఘనంగా సన్మానించి నట్లు విలేకరుల సమావే శంలో తెలిపారు వారు మాట్లాడుతూ... తెలంగాణ వింగ్ మహిళా రాష్ట్ర చైర్మన్ గుగులోత్ కమలబాయ్ చేసిన సేవలు మరువలేమని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర చైర్మన్ బుర్ర రమేష్ .జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, హన్మకొండ జిల్లాలతో పాటు రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లా ల నుండి ఎన్ ఎన్ హెచ్ ఆర్ , డివిజన్, జిల్లాల నాయకులు మరియు హైకోర్టు అడ్వొకెట్స్, టీచర్స్, లా కాలేజీ ప్రిన్సిపాల్ తోపాటు హ్యూమన్ రైట్స్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణకే అవగాహన వారోత్సవాలు

*పరకాల మే 3 (ప్రభాత వార్త)*

ప్రమాదాల నివారణకే అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్ కో డివిజన్ ఇంజనీర్ సామ్య నాయక్ తెలిపారు. శనివారం విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా పరకాల పట్టణంలో విద్యుత్ వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న ఫ్యూజులు ఉన్న వల్స్ ను తాకరాదని పొరపాటును విద్యుత్ ప్రసారమైతే ప్రమాదం సంభవించే అవకాశముందని ఆయన అన్నారు. విద్యుత్తును ఇళ్లలో, పొలాల్లో రైతులు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. విద్యుత్‌ను పొదుపు చేసే మహత్కా ర్యంలో విజయం సాధిం చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్య తగా వ్యవహ రించాలని తెలిపారు. విద్యుచ్ఛక్తిని దుర్వినియోగం చేస్తే సమాజానికి ద్రోహం చేసినట్లే అవుతుందని, ఇండ్లల్లో వీలైనంత వరకు సహజమైన వెలుతురు, గాలినే వాడాలన్నారు . రిఫ్రిజిరేటర్‌ను ఎప్పటికప్పుడు డీఫ్రాస్ట్ చేయడంతో కరెంటు వృథా కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డీ ఈ దేవేందర్ నాయక్ , ఏ ఈ రాజు, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ , లైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

# నీట్ పరీక్ష ఇన్విజిలేటర్లకు శిక్షణ

**- నీట్ అభ్యర్థులకు సిటీ**

**కోఆర్డినేటర్ సూచనలు**

*జనగామ టౌన్, మే 3 ప్రభాతవార్త :*

నేడు (ఆదివారం) జరగబోయే నీట్-2025 పరీక్షకు జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.నర్సయ్య తెలిపారు. శనివారం ఈ రెండు సెంటర్లలో ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాల, ఎంజెపీ పెంబర్తి సెంట్రల్‌గా ఏర్పాటు చేశామన్నారు.ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 504మంది విద్యార్థులు 42మంది ఇన్విజిలేటర్లు, ఎంజెపీ పెంబర్తిలో 78మంది విద్యార్థులు, ఏడుగురు ఇన్విజిలేటర్లను నియమించామన్నారు.ట్రైనింగ్ సెంటర్‌ను జీసీడీఓ గౌసియాబేగం సందర్శించి అటెండెన్స్‌ను పరిశీలించారు. అలాగే ఇన్విజిలేటర్‌ల సందేహాలను చీఫ్ సూపరింటెండెంట్ రవీంద్రనాయక్‌లో కలిసి నివృత్తి చేశారు. ఉదయం 11గంటల నుంచి 1:30వరకు విద్యార్థులు అనుమతిస్తారన్నారు.



ఇన్విజిలేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని చీఫ్ సూపరింటెండెంట్ రవీంద్రనాయక్, డిప్యూటీ చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మీ అనురాధ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌మెంబెర్ కరుణాకర్ నిర్వహించారు.

**- అభ్యర్థులకు సూచనలు..:**

ఓఎంఆర్ ఆన్సర్ షీట్స్‌పై ఎలాంటి పొరపాట్లు చేయవద్దని, పరీక్ష సమయంలో ఓఎంఆర్ ఆన్సర్‌షీట్ పై స్క్రాచ్ లేదా డ్యామేజ్ చేయడం కొరకు ఎరేజర్, నెయిల్, బ్లేడ్, వైట్ ఫ్లూయిడ్/వైట్నర్ మొదలైన వాటిని ఉపయోగించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎరేజర్, బ్లేడ్, నెయిల్ లేదా వైట్ ఫ్లూయిడ్స్/ వైట్నర్ ఉపయోగించి ఏ విధంగానైనా స్మూడ్, స్క్రాచ్ లేదా డ్యామేజ్ చేసిన అభ్యర్థుల అభ్యర్థిత్వం, ఓఎంఆర్ ఆన్సర్ షీట్ రద్దు చేయబడుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలో చేతి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం, బెల్ట్, ఉంగరం, గొలుసు, చెవిపోగు వంటి ఆభరణాలు, ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరం, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్ప్నర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటివి తీసుకెళ్లకూడదని తెలిపారు. ఎవరైనా అభ్యర్థివద్ద అలాంటి వస్తువు ఉన్నట్లు తేలితే పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు.పరీక్ష గదిలో పైన పేర్కొన్న విధంగా అభ్యర్థి మొబైల్ ఫోన్ లేదా మరేదైనా సహాయక సామగ్రిని కలిగి ఉన్నట్లు తేలితే అది తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుందన్నారు. అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడం, భవిష్యత్తు పరీక్ష నుండి బహిష్కరిస్తారని తెలిపారు.

## ఇంటర్ ప్రథమలో దరఖాస్తులకు ఆహ్వానం

*నర్మెట, మే 3 ప్రభాతవార్త :*



నర్మెట తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పుష్పకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు సేవలు ఈనెల ఐదు నుండి 20వ తేదీవరకు అందుబాటులో ఉంటాయని, పదవ తరగతి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయింపు జరుగుతుందని 27 నుండి 31 వరకు ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచితవిద్య ఉచిత పుస్తకాలు నోటు పుస్తకాలు, నీట్ కోచింగ్‌తో పాటు కెరీర్ కౌన్సిలింగ్ బాలికలకు హాస్టల్ వసతి సౌకర్యం ఉందని ప్రిన్సిపాల్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంపికైన నర్సింగ్‌లకు నియామకపత్రాలు అందచేత

**- నర్సింగ్‌లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి**

**- డీఎంహెచ్‌ఓ మల్లికార్జునరావు**

*జనగామ టౌన్, మే 3 ప్రభాతవార్త :*



జాతీయ ఆరోగ్య మిషన్‌లో అర్హత సాధించి వివిధ కేటగిరీలలో ఎంపికైన 33మందిలో 26మంది నర్సింగ్ ఆఫీసర్స్‌కు శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా కార్యాలయములో కలెక్టర్ ఆదేశాల మేరకు నియామక పత్రాలను డీఎంహెచ్‌ఓ డా.కె. మల్లిఖార్జున్ రావు చేతుల మీదుగా అందజేశారు. మిగిలిన కేటగిరీలకు ఎంపికైన వారికి అవుట్ సోర్సింగ్ ఏజన్సీ ద్వారా నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఎంపికైన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాకు మంచి పేరు తేవాలని, పేదరోగుల పట్ల ఆప్యాయతతో మెలిగి, వారి మన్నన పొందాలని, సకాలములో విధులకు హాజరై, జిల్లా యొక్క నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో పూర్తి లక్ష్యంతో సహకారం అందించాలని, వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అభ్యర్థులందరికీ అభినందనలను తెలియ జేశారు. జిల్లా కు మంచి పేరు తేవాలని, అన్ని లక్ష్యాలు సాధించడంలో పూర్తి భాద్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా.అశోక్ కుమార్, కార్యాలయ సూపరిండెంట్ హేమనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి

*దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త*



వడదెబ్బతో గొర్రెల కాపరి మృతిచెందిన సంఘటన మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన గద్దెల నర్సయ్య(58) అనే వృద్దుడు ఉదయం రోజువారిగా గొర్రెలను తోలుకొని ఊరి చివరలో గొర్రెలను మేపుతున్న క్రమంలో ఎండ తీవ్రతరం కావడంతో గొర్రెలను తోలుకొని ఇంటికి రాగానే వాంతులు, విరేచనాలు తీవ్ర తరం కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరళిస్తున్న క్రమంలో మృతిచెందాడన్నారు. మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ పరామర్శించి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కత్తి రమేష్, కత్తి మొగిళి, కత్తి చందు తదితరులు పాల్గొన్నారు.

## గుడిదొంగలపై కేసు నమోదు

*బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :*

గుడి దొంగతనం విషయంలో ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.కె.హమీద్ తెలిపారు. చిన్నరామంచెర్ల గ్రామంలో ఒక గుడి దొంగతనం జరిగింది. ఫిర్యాదు మేరకు ముగ్గురు అనుమానిత వ్యక్తులపై కేసు నమోదు చేయగా చిన్నరామచర్ల గ్రామానికి చెందిన అచ్చిన సంపత్, తుర్కపల్లి భరత్, బండ సిద్దులు ముగ్గురు నిందితులు కలిసి చిన్నరామచర్ల గుడిలో దొంగతనం చేశారని వారిపై కేస్ నమోదు చేసినట్లు తెలిపారు.

## మందకృష్ణ సన్మానం విజయవంతం చేయాలి

*రఘునాథపల్లి, మే 3 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ విభాగాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్పి మండల అధ్యక్షులు సుంచు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గద్దల కిషోర్ కుమార్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మూడు దశాబ్దాల అలుపెరగని సామాజిక ఉద్యమ నిర్మాతగా వర్గీకరణ విజయ ఫలాలు జాతికి అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన పీడిత వర్గాల ఆత్మగౌరవ, హక్కుల ఉద్యమ ప్రతీక మందకృష్ణ మాదిగ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు రావడం, అలాగే మూడు దశాబ్దాల ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ నెరవేరడంతో ఆ మహనీయున్ని ఘనంగా సత్కరించుకొని జాతి చైతన్య స్ఫూర్తిని ఆ సభతో పొందాలన్నారు. మండలపరిధిలో ఉన్న ప్రతీగ్రామాన్ని, ప్రతీహృదయాన్ని తట్టి లేపేలా అన్ని రాజకీయ పక్షాలను మాదిగ జాతి నాయకులను, ఉద్యమ సంఘాలను ఏకంచేసి ఐక్యంగా ఆ సన్మాన సభ విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. జాతి అధినేతకు అన్ని పక్షాలు ఏకమై ఘన సన్మానం చేసేలా మన అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా శ్రమించాలని జాతి చైతన్యం మీదనే మనవర్గాల భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని, అందుకు అందరిని కలుపుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు బిర్రు నగేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి చేరిపోతుల సుధాకర్ మాదిగ, మండల ఇన్‌చార్జి చాడ ఏలియా మాదిగ జిల్లా నాయకులు దర్శనాల రవి మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధమల్ల ఉదయ్ కిరణ్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు కొమ్మగల కృష్ణ, మాదిగ మచ్చ అబ్బయ్య, మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఆరూరి దయాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## దళిత యువకుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

*జనగామ, మే 3 ప్రభాతవార్త :*

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాలకు చెందిన దళిత యువకుడు ఊపిరి అజయ్ కుమార్‌పై బిజెపి, ఆర్ఎస్ఎస్ బజరంగదళ్ గుండాలు విచక్షణ రహితంగా దాడి చేసి చిత్రహింసల గురిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ హనుమాన్ టెంపుల్ లోకి అక్రమంగా ప్రవేశించాడు అనే నేపంతో దళిత యువకుడ్ని కర్రలతో కొడుతూ అర్ధ నగ్నంగా ఊరేగించి గుడి గోడకు కాళ్లు చేతులు కట్టేసి విచక్షణ రహితంగా అతనిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఈ దాడికి పాల్పడిన బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్‌దళ్ గుండాలపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు అలాగే అటెంటు మర్డర్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సురేష్‌నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకనూరి ఉపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమా, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పాల్గొన్నారు.

## జనగణన, కులగణన చారిత్రాత్మక నిర్ణయం

**-బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**

*నర్సంపేట, మే 3, ప్రభాతవార్త*



దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రి మండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చాలా గొప్పదని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేంద్ర నిర్ణయానికి ప్రజలు, మేదావులు హర్షం వ్యక్తం చేస్తుంటే... కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించేలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

# నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, మే 3, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ నూతన సిఐగా పదవీ బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతిరెడ్డిని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, జిల్లా మైనార్టీ



సెల్ ఉపాధ్యక్షులు మసూద్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అయూబ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు దూదెల సాంబయ్య, వేముల సారంగం, నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్పనాగ, నాంపెల్లి వెంకటేశ్వర్లు, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, 13వ వార్డు ఇంచార్జి శ్రీరామోజు మురళి, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేషన, గండి గిరి, నాగుర్లపల్లి మాజీ సర్పంచ్ రాజహంస, 1వ వార్డు అధ్యక్షులు లక్కార్సు రమేష్, 5వ వార్డు అధ్యక్షులు పున్నం నరసి:మారెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేషన, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, ఎరుకుల రమేష్, హిందు, రాజు, దేశి సాయిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సైన్స్ సమ్మర్ క్యాంపు ప్రారంభం

నర్సంపేట, మే 3, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత సైన్స్ సమ్మర్ క్యాంపును శనివారం నర్సంపేటలో ప్రారంభించారు. ఈ క్యాంపుకు జన విన్గాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కొర్ర సారయ్య మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్ది వారిని భావి భారత శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థి విద్యార్థులలో నిగూడంగా దాగి ఉన్న జిజ్ఞాసను వెలికి తీసి అహల్లాద భరిత వాతావరణంలో వివిధ కళలని అందించడానికి జన విజ్ఞాన వేదిక నిత్యం ప్రయత్నిస్తున్నదని దీనిని విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మాతృభూమి




చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో సమయం వృధా కాకుండా ఆటపాటలతో కూడినటువంటి శాస్త్రీయ విజ్ఞానాన్ని మరియు ఇతర కళారూపాలను విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం మా అదృష్టమని, అందుకు జన విజ్ఞాన వేదికకు కృతజ్ఞతలు తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రెటరీ గుగులోతు సుధాకర్ రోజువారి షెడ్యూల్‌ను ప్రకటిస్తూ మొదటి రోజు కథా రచన, చేతి వ్రాత మెరుగు పైన నైపుణ్యం సాధించడం, రెండో రోజు భౌతిక రసాయన శాస్త్రాలల్లో ప్రయోగాల్లో శిక్షణ, మూడో రోజు ఒరాగామి పేపర్ ఫోల్డింగ్, సంగీత మెలకువలపై శిక్షన నాలుగవ రోజు చిత్రలేఖనం, పెయింటింగ్ పై అవగాహన, నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఐదవ రోజు ఇంద్రజాల ప్రదర్శన, మిమిక్రి, సంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవాధ్యక్షులు పెండెం భాస్కర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నర్సంపేట పట్టణంలోని మూడవ తరగతి నుండి పదవతరగతి చదువుతున్న బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్టు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వృద్ధురాలు మృతి

చెన్నారావుపేట, మే 3, ప్రభాతవార్త

మతిస్థిమితం కోల్పోయిన ఓ వృద్ధురాలు బావిలో పడి మృతిచెందిన సంఘటన మండలంలోని బోడమాణిక్యతండా గ్రామశివారు నెంబర్ 3 కాలనీలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కాలనికి చెందిన చెరుకు లక్ష్మి(70) అనే వృద్ధురాలు గత కొద్ది నెలల నుండి మతిస్థిమితం కోల్పోయిందన్నారు. ఈమె కుమారుడు రాములు కుటుంబ సభ్యులతో బ్రతుకు దెరువు కోసం వరంగల్‌కు వెళ్లాడన్నారు. ఈ క్రమంలో కాలనిలో ఉన్న తల్లి లక్ష్మి గ్రామా చుట్టు తిరిగేదన్నారు. ఇదే క్రమంలో కాలనిలోని మంచినీటి బావిలో దూకిందన్నారు. శనివారం ఉదయం అటువైపుగా వెళ్లిన స్థానికులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారన్నారు. దీంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు బందువులు బావిలో వెతుకగా లక్ష్మి శవమై కనిపించిందన్నారు. గతంలో సైతం వృద్ధురాలు చనిపోతానని అనేదన్నారు. కాగా మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-రైతు సంఘం**

**జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు**

నర్సంపేట, మే 3, ప్రభాతవార్త

మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు కోరారు. కార్మిక సంఘం తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలో ఎన్డిడే ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తూ కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ



నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి ముందుకు తీసుకొచ్చి వీటికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలను అనిచివేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ 2025-26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసింది. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది సామాన్యులపై భారాలు మోపి కార్పొరేట్ గుత్తా సంస్థలకు పెట్టుబడుదారులకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ప్రకటించిందన్నారు. ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానతలతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధనాలు వెనుక కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నర్సంపేట మున్సిపల్ కమిషనర్, సిఐలకు సన్మానం

నర్సంపేట, మే 3, ప్రభాతవార్త



మున్సిపాలిటిలో కమీషనర్‌గా పదోన్నతి పొందిన నాగరాజు ఎస్‌హెచ్‌వో రఘోత్తంరెడ్డిలకు బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం శాలువా, బోకేలతో ఘనంగా సన్మానం చేశారు. నర్సంపేట మున్సిపాలిటిలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు, మున్సిపాలిటీ కమీషనర్‌గా ఇటీవల పదోన్నతి పొందడంతో తన కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో సిఐ రఘోత్తంరెడ్డిలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మోకుదెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు సోల్తి సారయ్యగౌడ్, మోకుదెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, బీసీ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం, పట్టణ అధ్యక్షులు గుండు రవిగౌడ్, ఉపాధ్యక్షులు చీర వెంకట్‌నారాయణ, యువజన నాయకులు బైరి నాగరాజు, రామగోని శ్రీనివాస్‌గౌడ్, జామళాపురం అశోక్, పుల్లూరి కుమారస్వామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలిన ట్రాన్స్ఫార్మర్ గ్రామస్తులకు కరెంటు కష్టాలు

**-పట్టించుకునే నాథుడే కరువు**

నల్లబెల్లి, మే 3, ప్రభాతవార్త

గత నాలుగు నెలల క్రితం 15 కెవి సింగిల్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన గ్రామస్తులకు కరెంటు కష్టాలు తెచ్చిపెట్టిన సంఘటన నల్లబెల్లి మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామంలో బొడ్రాయి వద్ద 15 కవి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ 4 నెలల క్రితం కాలిపోయింది. ప్రత్యామ్నాయంగా విద్యుత్ సిబ్బంది వేరే ట్రాన్స్ఫార్మర్‌కి కరెంటు కలపడంతో అధిక లోడ్ వల్ల తరుచూ ఫీజులు పోతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా గ్రామంలోని పలు కాలనీలకు కరెంటు సరఫరా అందుబాటులో లేదని ఓ పక్క వేసవి తీవ్రత రాత్రిపూట ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. వెంటనే సంబంధజత శాఖ అధికారులు స్పందించి కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మతోన్మాద శక్తుల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి




*భూపాలపల్లి, మే 03, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ పతాక ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతు నిరుద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పహాల్గామ్ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఉగ్రవాదులు చేసిన దాడిని మన దేశం మీద దాడిగా కాకుండా మన లౌకిక తత్వం మీద, మన ఐక్యత మీద, మన ప్రజాస్వామ్య విలువల మీద దాడి గా చూడాలన్నారు. ఈ దాడిపై మతతత్వాన్ని రగిలించి మనషుల మధ్య ఉన్న సామరస్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్న శక్తులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని, యువత ప్రతి రంగంలో ముందుండాలని కోరారు. ప్రపంచ దేశాల కంటే భారత దేశంలో ఉన్న యువత సంఖ్య పెద్దదని, అలాంటి యువతీ యువకుల భవిష్యత్ కోసం ప్రభుత్వాలు ఏవి పట్టించుకోవడంలేదని తెలిపారు. నిరుద్యోగ సమస్య లేకుండా చూడాలని కోరారు. యువత పట్ల ప్రభున్త్వ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని తెలిపారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరారు. భవిష్యత్తులో అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువజన సమస్యల పైన ఆందోళన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఏఐవైఫ్ జిల్లా నాయకులు కొమ్మెర రమేష్ చారి, కూనూరి భగత్, బొల్లపల్లి తిరుపతి, జంపాల పవన్, అభిలాష్ సాయి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## సింగరేణి పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

*భూపాలపల్లి, మే 03, ప్రభాతవార్త*



సింగరేణి ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో 100!! ఉత్తీర్ణతతో పాటు ఎం. అశ్రిత 548 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా ఆరుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ. రాజేశ్వర్ రెడ్డి అభినందించి వారికి ప్రోత్సా హక బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ కే.మారుతి ని, విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఝాన్సీ రాణిని సింగరేణి జిఎం అభినందించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ పరీక్ష రాసిన విద్యార్థులు 19 మంది గాను 19 మంది ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించడం చాలా గర్వకారణమని ఆయన కొనియాడారు. ఇదే స్ఫూర్తి తో వచ్చే సంవత్స రం జిల్లా స్థాయి లో ర్యాంకులు సాదించాలనీ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర , పాఠశాల కరస్పాండెంట్ కే.మారుతి , డిప్యూటీ పర్స నల్ మేనేజర్ గుండు రాజు , సీనియర్ పర్స నల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు .

## ఏఐటీయూసీ లో చేరికలు

*భూపాలపల్లి, మే 03, ప్రభాతవార్త*



ఐఎన్‌టియుసి నుండి ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యూసుఫ్ ఆధ్వర్యంలో ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ భూపాల్ పల్లి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా, ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, వి మల్లికార్జున రావు, ఎస్ రవీందర్, పి నారాయణమూర్తి, ఐ ఎన్ టి యు సి నుండి ఎఐటియుసి లోకి ఆహ్వానించి వారికి కండువా కప్పడం జరిగింది. మాల కుమ్మరి రాజేందర్, దొంగరి రాజేందర్, పెట్టగంటి ఓం ప్రకాష్, బచ్చుటి శ్రీధర్ , గడిదేసి రాంబాబు, సలేంద్ర బ్రహ్మాచారి , శ్రీధర్, ఉప్పు శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీకాంత్ తదితరులు చేరారు.

## ఘనంగా ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ వేడుకలు

*భూపాలపల్లి, మే 03, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని బ్రాంచ్ ఆఫీస్ లో ఏరియా స్ట్రక్చర్ కమిటీ సభ్యులు షేక్ హుస్సే న్, బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేయడమైనది. భూపాల్ పల్లి ఏరియాలోని అన్ని గనులలో పిట్ సెక్రటరీల ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి జెండా ఎగరవేసి ఉత్స వాలు నిర్వహించారు. నాయకులు ముత్యాల శ్రీనివాస్, రాములు, ఆనంద్, మధిర కొమురయ్య, అబ్దుల్ అజీమ్, సీనియర్ నాయకులు నర్సి ంగరావు, ఠాగూర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి.**

*చిట్యాల, మే 3 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఆదివారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి లు హాజరవుతున్నట్లు చెప్పారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు తిరుపతి కోరారు.

## కుల గణనతో తెలంగాణకు దేశవ్యాప్త ఖ్యాతి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి**

*చిట్యాల, మే 3 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. శనివారం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏఐసీసీ చూపిన ప్రకారం నేడు దేశవ్యాప్తంగా సర్వే చేపట్టాలని మంత్రి వర్గ ఉప సంఘం తేల్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనను రోల్ మోడల్ గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఆమెరకు సర్వే చేపట్టాలని ప్రకటించడం అభినందనీయమని అన్నారు. ఈ ఖ్యాతి కాంగ్రెస్ ఏఐసీసీ కార్యదర్శి రాహుల్ గాంధీకి దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన తో అన్ని వర్గాలకు రాజకీయ పరంగా రిజర్వేషన్లు అందుబాటులోకి రానున్నాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి చెప్పారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఘనవిజయమని పేర్కొన్నారు.

## సింగరేణి ఆస్పత్రిలో ఆవిర్భావ వేడుకలు

*భూపాలపల్లి, మే 03, ప్రభాతవార్త*



ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ మరియు మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు రకు సింగరేణి ఏరియా హాస్పిటల్ భూపాలపల్లి నందు హాస్పిటల్ పిట్ సెక్రెటరీ మెహబూబి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శశి, హాస్పిటల్ ఇంచార్జ్ రామచంద్ర ఐ ఎన్ టి యు సి జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మహిళా అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, టెంపుల్ కమిటీ చైర్మన్ డి విద్యాసాగర్ , యువజన నాయకులు ఆరుముళ్ళ రాజు, సీనియర్ నాయకురాలు ఎం జీవ కుమారి, టెంపుల్ కమిటీ సభ్యులు కప్పల కుమారస్వామి, జె. రమణ,సత్తు శ్రీకాంత్, దుర్గం సందీప్, ఎస్ రమేష్, ఎండి పాషా, దుర్గాప్రసాద్, ధర్మేంద్ర, జరీనా బేగం, రజిత, సీత , ఉష, ఎస్తేరు రాణి, రామయ్య, రమేష్, మోకిడి తిరుపతి, గసిగంటి తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాళేశ్వరం, మే 3, ప్రభాతవార్త*

మహదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలోని కుదురుపల్లి. ఎడపల్లి, మెట్‌పల్లి, బీరసాగర్ విద్యుత్ వినియోగదారులకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని మహదేవపూర్ విద్యుత్ శాఖ శనివారం ప్రకటనలో పేర్కొంది. 11కేవీ మరమ్మత్తుల దృష్ట్యా నేడు ఉదయం 8గంటల నుండి 11:30నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు స్పందించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు తెలిపారు.

## మే 5 నుంచి రాష్ట్రవ్యాప్త యాత్ర

*భూపాలపల్లి, మే 03, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్ర లో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు , మే 5 నుంచి రాష్ట్ర వ్యాప్త యాత్రకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగిందనీ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుంచి బీసీల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణలో 42!! రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బీసీ మేలుకోలుపు యాత్రను విజయవంతం చేయాలని సూచించారు. బీసీల హక్కుల కోసం, బీసీల విముక్తి కోసం బీసీలు సంఘటితమై పోరాటం చేయాలని, బీసీల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైన సిద్ధమని అన్నారు, గతంలో వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో కుల గణన కోసం అమరణ నిరాహార దీక్ష చేసీ ప్రాణాలకు తెగించి పోరాటం చేసి కుల గణన సాధించామని అదేవిధంగా ఢిల్లీలో బీసీ ఆజాది ఆధ్వర్యంలో దేశవ్యాప్త కుల గణన కోసం పోరాటం చేసి సాధించామని, అలాగే దేశ వ్యాప్త పోరాటం కోసం అన్ని పార్టీల మద్దతును కూడగడుతున్నామని, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతుతో బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని తద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీలకు ఆజాదిని సాధిస్తామని బీసీ కులగణన సాధిస్తామని, స్వతంత్ర భారత దేశంలో నిరాదరణకు గురవుతున్న బీసీల హక్కులను సాధించడానికి తమ పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చిలుక సమ్మయ్య టేకుమట్ల అధ్యక్షులు , ఉమర్ అలీ బీసీ ఆజాది నాయకులు , బండి రాజు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో హెల్త్ అసిస్టెంట్‌లు సమర్ధవంతంగా పనిచేయాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా హెల్త్‌అసిస్టెంట్‌లు సమర్ధవంతంగా పనిచేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శనివారం ఐడిఓసిలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ తగలకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. రాబోయే వర్షాకాలంలో కీటకజనిత వ్యాదుల నివారణ పట్ల కూడా హెల్త్ అసిస్టెంట్‌లు నిబద్ధతతో పనిచేసి కీటకజనిత వ్యాదుల ప్రబలకుండా చూడాలన్నారు. అనంతర



గిరిజన మాతృ మరణాల సమీక్ష సమావేశంలో మాతృ మరణాలు తగ్గించాలని, గర్భిణి స్త్రీలను 12వారాల లోపు నమోదు చేఇస రక్తహీనత పరీక్షలు నిర్వహించి ఐరన్ ఫొలిక్ మాత్రలను ఇవ్వాలన్నారు. సకాలంలో టిటి ఇంజిక్షన్‌లను, కనీసం ఒక్కసారి జిల్లా ఆసుపత్రిలోని గైనకాలజిస్టుకు చూపించి సాధారణ ప్రసవం జరిగేలా చూడాలని ముఖ్యంగా హైరిస్క్ ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని సకాలంలో ప్రసవానికి తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, గూడూరు ఆసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, ప్రొగ్రాం అధికారులు సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, నాగేశ్వరరావు, కొప్పు ప్రసాద్, ప్రాథమిక కేంద్రాల వైద్యాధికారులు, హెల్త్ అసిస్టెంట్‌లు, సభ్యులు అధికారులు గోపి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

## దేవయ్య ఆశయాలను కొనసాగించాలి

మరిపెడ,మే3,ప్రభాతవార్త:



పుల్లూరి దేవయ్య ఆశయాలను కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం మండంలోని తాళ్లఊకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన దేవయ్య ప్రథమ సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడుతూ దేవయ్య తన జీవతకాలం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై కృషిచేశారన్నారు. గ్రామంలో అనేక మందికి ఉపాధిహామి కార్డులు ఇప్పించి ఉపాధిహామిలో జరిగిన అవకతవకలను వెలికిసి ప్రజలకు అండగా నిలబడేవారన్నారు. దేవయ్య భౌతికంగా లేకపోయిన వారు చేసిన పనులు ప్రజల్లో ఎప్పటికి నిలిచి ఉంటాయన్నారు. భవిష్యత్తులో దేవయ్య ఆశయాన్ని ముందుకు తీసుకపోయేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న, రాజశేఖర్, రమేష్, ఎల్లయ్య, దేవన్న సతీమణి పద్మ, కుమారుడు క్రాంతికుమార్, గ్రామ నాయకులు శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లమ్మ, లావణ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరతగతిన చేపట్టాలి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: అకాల వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న దాన్యాన్ని త్వరితగతిన కొనగోలు చేయాలని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం హన్మకొండ కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారిలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు 500బోనస్ పథకం మంచి పథకం అన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా పెంచడం ద్వారా వేగంగా కొనుగోళ్లు జరుగుతాయన్నారు. జిల్లాలో వర్షాల కారణంగా 60చెరువులు దెబ్బతిన్నాయని, చెక్‌డ్యాం నిర్మాణాలు మరామత్తు చేయాలన్నారు. సీతారామ, భక్తరామదాసు, పాలేరు ప్రాజెక్టుల నీటి ద్వారా జిల్లా నీటి వనరు కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు.

**-ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ:** జిల్లాలో గతేడాది అధికంగా కురిసిన వర్షాలకు నెల్లికుదురు, మహబూబాబాద్ మండలాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ఈ వేసవిలో చెరువులు, కుంటలకు మరామత్తులు చేయిస్తే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందన్నారు. కేసముద్రం, అన్నారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచుల కొరత ఉందని వెంటనే పరిష్కరించాలన్నారు.

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ:**జిల్లాలో సాగునీరు సరఫరా చెక్‌డ్యాం నిర్మాణం, చెరువులు, కాల్వలు, మరామత్తులు సంబందిత అంశాలకు శాఖపరమైన చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నల్లబెల్లి, మే 3, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఏపీఎం సునిత పేర్కొన్నారు. శనివారం మండలంలోని ముచ్చింపుల, రంగాపురం, రేలకుంట గ్రామాలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. మధ్య దళారీలతో అన్నదాతలు మోసపోవద్దని నేరుగా ఐకేపి కేంద్రాలలో ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో వరి ధాన్యాన్ని విక్రయించి వారి వారి ఖాతాల్లో డబ్బులను జమ చేయించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, నాయకులు మునేందర్, కృష్ణ, రామ్మూర్తి, పవన్, కుమారస్వామి, బత్తిని మహేష్, రాజేష్, వెంగలదాసు రమేష్, జంగిలి మోహన్, యాకయ్య, అఖిల్, రవీందర్‌రావు, పూల్‌సింగ్, రైతులు, ఐకేపి కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ అడ్మిషన్లకు నోటిపికేషన్ విడుదల

మరిపెడ,మే3,ప్రభాతవార్త: తెలంగాణ మోడల్ స్కూల్/కాలేజి అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు మరిపెడ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అక్తర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 5నుండి 20వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికై విద్యార్థుల జాబిత ఈ నెల 26న నోటీసు బోర్డుపై పెట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 27నుండి 31వరకు సర్టిఫికెట్ల దృవీకరణ, ప్రవేశ ప్రక్రియ ఉంటుందన్నారు. విద్యార్థులు పదోవ తరగతిలో సాదించిన మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్లంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఎంసెట్/నీట్ కోచింగ్, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ తదితర అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**-మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్,మే3,ప్రభాతవార్త: యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక పోస్టర్లను బిసి సంక్షేమసంఘం రాష్ట్ర నాయకులు శంతన్ రామరాజుతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా, మానసికంగా క్షీణించిపోయి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. సైకిలజిస్ట్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగి చదువు, ఉద్యోగ లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారన్నారు. మహబూబాబాద్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, భగవాన్‌రెడ్డి, సుధీర్, శ్యామ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో మాధవాపురం విద్యార్థుల ప్రభంజనం

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే3,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదొవ తరగతి ఫలితాల్లో మాధవాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ తెలిపారు. ఫలితాల్లో 500పైగా మార్కులు వచ్చిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బద్రినారాయణ మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 14మంది విద్యార్థులకు గాను 14మంది ఉత్తీర్ణత సాదించినట్లు తెలిపారు. 500లకు పైగా నక్క విష్ణువర్ధన్ 540, లావుడ్య గౌతమి 525, ఇస్లావత్ ప్రియాంక 514, నూకల యశ్వంత్ 501మార్కులు సాదించారన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఏదైనా



సాదించగలరన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాదించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్పోరేట్ పాఠశాల కంటే ఎక్కువ మార్కులు సాదించి తమ విద్యార్థులు విజయ దుందిబి మోగించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, అన్ని విధాల మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. తల్లిదండ్రుల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే వారికి మంచి విద్యాబుద్దులు నేర్పించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యత ఉపాధ్యాయ బృందం తీసుకుంటుందని వాగ్ధానం చేశారు. అనంతరం గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. మాజీ ఎంపిటిసి మద్ది వెంకటరెడ్డి 500పైగా మార్కులు సాదించిన విద్యార్థులకు నగదు బహుమతితో సత్కరించారు. బంటు అంజయ్య, రాంరెడ్డి, తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, పరమాత్మచారి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత, నక్కదాసు, వాసు, గ్రామ యువకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు,మే,03,ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని,రాజ్యాంగ పరిరక్షణను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చెర్మన్,జై బాపు,జై భీమ్,జై సందిధన్ కార్యక్రమం పాలకుర్తి ఇంచార్జ్ బొర్రా జ్ఞానేశ్ ముదిరాజ్‌లు అన్నారు. ఏఐసీసీ,పీసీసీ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో మండలంలోని హరిపిరాల గ్రామంలో జైబాపు,జైభీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వారు రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.అహింస శాంతి సిద్ధాంతాలను కాపాడుకునేందుకే ఏఐసీసీ ఉద్యమ కార్యక్రమమును రూపొందించింది అన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ఏకం కావలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేర్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై బాపు,జై భీమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.రాష్ట్రంలపో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలయజేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు భారత రాజ్యాంగం ప్రపచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని,రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సుభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్,పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖట్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,కిషోర్ రెడ్డి,డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, చిత్తలూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి,చెవిటి సధాకర్, బూర్గుల ప్రశాంతి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్,యూత్ అధ్యక్షుడు గద్దల మధు,మహిళా అధ్యక్షురాలు చెవిటి లింగమ్మ, స్థానిక నాయకులు వల్లపు మల్లయ్య, వల్లపు నారాయణ, రావుల కిషన్ రెడ్డి, రణధీర్ రెడ్డి, పరశురాములు, రాఘవులు, గద్దల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఏసి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

తొర్రూరు,మే 03,ప్రభాతవార్త



తొర్రూరు డిపోకు చెందిన రెండు టిఎస్ఆర్‌టిసి రాజధాని ఏసి బస్సులను బస్టాండ్‌లో శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు డిపోకు రెండు రాజధాని ఏసీ బస్సులను ప్రభుత్వం మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని తెలుపుతూ తొర్రూరు నుండి హైదరాబాద్‌కు ఏసీలో ప్రయాణం చేయడానికి ఈ బస్సు సౌకర్యం ఎంతగానో ఉపయోగపడుతుందని,ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేస్తూ వస్తుందని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొంటూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేవలం కేంగ్రెస్ పార్టీ అని,ఈ బస్సు సౌకర్యాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పద్మావతి విజయ్ కుమార్ రజిత మల్లికార్జున కుమార్ మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టుగా దంతాలపల్లి మండలం

దంతాలపల్లి మే 03 ప్రభాతవార్త



పైలెట్ ప్రాజెక్టుగా దంతాలపల్లి మండలం ఎంపికైనట్లు స్థానిక తహసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి శనివారం తెలిపారు ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు తెలిపారు మే 5న పెద్ద ముప్పారం ఆగపేట, మే 6న కాల్వపల్లి, దాట్ల, 7న వేములపల్లి, రామవరం, 8న రేపోనీ, గున్నేపల్లి, 9న కుమ్మరి కుంట్ల, బొడ్లాడ, 10న దంతాలపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తాసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉద్యోగ విరమణ తర్వాత ఆనందకరమైన జీవితం గడపాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 3 ప్రభాతవార్త :



ఉద్యోగ విరమణ తరువాత కుటుంబంతో ఆనందకరమైన జీవితం గడపాలి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన, సెనెట్ హాల్‌లో మే 3వ తేదిన, ఫైనాన్స్ ఆఫీసర్‌గా పదవి విరమణ చేసిన తోట రాజయ్య సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ జీవితంలో తాను చేసిన పని అఉద్యోగి కి మంచి సంతృప్తిని ఇస్తుందన్నారు. తోట రాజయ్య అందరి ఉద్యోగులకు ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ సందర్భంగా శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, ఒప్పంద ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొనగా, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

## ఈనెల 14నుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 2 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ (రెగ్యులర్) సెమిస్టర్ పరిక్షలు, డిగ్రీ – మొదటి, మూడవ, ఐదవ (బ్యాక్ లాగ్) సెమిస్టర్ పరిక్షలు ఈనెల14వ తేది నుంచి జరుగుతాయి అని విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ పరిక్షలు ఏఏ విద్యార్థులు పరీక్షా ఫీజు చెల్లించారో వారికీ మాత్రమే నిర్వహిస్తామని, అదే విధంగా ఏఏ కళాశాలలైతే విద్యార్థుల నామినల్ రోల్స్, పరిక్ష ఫీజు లు చెల్లించలేదో వారు మే 6వ (మంగళవారం) తేది లోపు చెల్లించాలని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు అన్నారు.

## కేయూ లో ఎఫ్‌డిపి కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, మే 3 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇ.అండ్ ఐ.సి.టి" సహకారం, సంయక్త నిర్వహణలో ఆన్లైన్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం, మే 5నుంచి మే 16 మధ్య " ఎమర్జింగ్ రీసెర్చ్ ట్రెండ్స్ ఇన్ ఎ1, మెషిన్ లర్నింగ్ అండ్ సెమికండక్టర్ టెక్నాలజీస్" పై నిర్వహిస్తునట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ ఒక ప్రకటనలో తెలిపారు, ప్రారంభ సమావేశం (ఆన్లైన్)లో ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిధులుగా ఇ.అండ్ ఐ.సి.టి" చీఫ్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య శ్రీహరి రావు పత్రీ, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య ఎం.సదానందం, ఇ.సి.ఇ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ వి.మహేందర్, ఇ.సి.ఇ విభాగ అధిపతి డాక్టర్ కే. భిక్షాలు పాల్గొంటారని, ప్రారంభ సమావేశంలో వరంగల్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే.అశోక్ రెడ్డి కీలక ఉపన్యాసం చేస్తారని, ఈ కార్యక్రమ సమన్వయకర్తలగా వరంగల్ ఎన్.ఐ.టి. సహాయ ఆచార్యులు డాక్టర్ ఏక్తా గోయల్, వరంగల్, కాకతీయ యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సహాయ ఆచార్యులు డాక్టర్ మహమ్మద్ అసిం ఇక్బాల్ వ్యవహరిస్తారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ వెల్లడించారు.

## కె.యు. అనుబంధ పీజీ సెంటర్‌లలో పొలిటికల్ సైన్స్‌కోర్సు ప్రారంభించాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 3 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ అనుబంధ పీజీ సెంటర్‌లు అయిన ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్‌లతో పాటు ఇతర పీజీ సెంటర్‌లలో ఎం.ఏ పొలిటికల్ సైన్స్ కోర్సును ప్రవేశ పెట్టి, పేద విద్యార్థులకు, సుదూర ప్రాంత విద్యార్థులకు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ క్యాంపస్ విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య కి కేయూ పరిశోధక విద్యార్థులు ప్రతినిధి బృందంగా వినతి పత్రం అందించారు. భావిభారత విద్యార్థులకు రాజనీతిశాస్త్రం కోర్సును విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేయూ రాజనీతిశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థులు డా.మోహన్ రెడ్డి నరేష్, బి.నరసింహరావు, రమేష్, కె.ప్రసాద్, ప్రశాంత్, జి.సురేష్, శంకర్, కవిత, అరుణ, రుబీనా తదితరులు పాల్గొన్నారు.




## ఇండ్ల అవినీతిపై న్యాయ విచారణ చేపట్టాలి

చిన్నగూడూరు,మే3,ప్రభాతవార్త



డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో అవినీతికి పాల్పడిన వారిపై న్యాయ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారబోయిన వెంకటేశ్వర్లు, సుదగాని నాగేష్‌లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక దాశరథి ప్రాంగాణంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బెత్తం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలకేంద్రంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో కొంతమంది ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి నిరుపేదల నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఇట్టి విషయంపై న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని ఎవరైనా వసూళ్లకు పాల్పడితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బిక్షపతి, శ్రీనివాస్, అనిల్, శేఖర్, జహంగీర్ పాషా, శ్రీనివాస్, వెంకన్న, ఉప్పలయ్య, రఫి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మేచరాజుపల్లిలో జై బాపు,జై బీం,జై సంవిదాన్

నెల్లికుదురు,మే 3, ప్రభాతవార్త



మండలంలోని హనుమాన్‌నగర్ తండ,నైనాల,పార్వతమ్మగూడెంలో శనివారం ఏఐసిసి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో బాగంగా జై బాపు,జై బీం,జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల కాంగ్రేస్ అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ యాకసాయిలు,నైనాల గ్రామశాఖ అధ్యక్షులు యాసం యాకన్న,పార్వతమ్మగూడెం గ్రామశాఖ అద్యక్షులు యాకుబ్‌రెడ్డిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# మిగులు భూమిని మింగేశారు

**పంచాయతీ పాలకవర్గాలు లేక మితిమీరుతున్న కబ్జాదారులు..**

**ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తుల వేడుకలు**

*ఐనవోలు,ప్రభాతవార్త*

గూడు లేని నిరుపేదలకు గత భుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా మి గులు భూములను కొందరు కబ్జాదా రులు మింగేశారు.వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా,ఐనవోలు మండలం,కక్కిరాలపల్లి గ్రామంలో గత ప్రభుత్వాలు ప్రభుత్వ భూములతో పాటు ప్రై వేట్ వ్యక్తుల నుండి భూమిని కొను గోలు చేసి తిరిగి ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయగా మిగులు భూములు గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్నట్లు గ్రామ పూర్వీకులు చెబు తున్నారు.కాగా ఊర చెరువు క ట్టకింద సర్వే నెంబర్ 2,6 లో 4 ఎకరాల 06 గుంటల భూమిలో డబుల్ బెడ్రూం ఇండ్లకి,1ఎకరం పల్లె ప్రకృతి వనానికి పోగా ఎని మిది గుంటల మిగులు భూమి ఉన్నట్లు సర్వే మ్యాప్ ఆధారంగా తెలుస్తుంది.ఎస్సీ కాలనీ 9వ వా ర్డులో మెయిన్ రోడ్డుకు అనుకొని దళితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా మిగులు భూమి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం లేక పో వడంతో అడిగే వారు కరువై అదునుగా భావించిన కొందరి కబ్జాదారుల కన్ను అట్టి మిగులు భూము లపై పడి ఆక్రమించుకున్నారని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ మిగులు భూమి పక్కన ఉన్న వారి మధ్య అట్టి భూమి కోసం తరచు గొడవల కా రణంగా ఓ మహిళను కొట్టడంతోఆస్పత్రి పాలైనట్లు ప్రజలు చర్చిం చుకుంటున్నారు.గతంలో ప్రభుత్వ మిగులు భూములపై వార్త దినప త్రికలో ప్రచురితమైనప్పటికీ సంబం ధిత అధికారులు స్పందించకపోడంతో కబ్జాదారుల ఆగడాలకు అ డ్డు అదుపు లేకుండా పోయింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా కాపాడి గ్రామ పంచాయతీ ఆధీనంలోకి తీసుకొని ప్రజా ప్రయోజనాలకు కేటాయించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.దీనిపై వివరణ కోసం తాసిల్దార్ విక్రమ్ కుమార్ ను చర వాణి ద్వారా ప్రయత్నించగా అందు బాటులోకి రాలేదు.గ్రామ పంచాతీ కార్య దర్శి నిర్మల్ కుమార్ ను వి వరణ కోరగా ఇట్టి భూములపై తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ ను వివరణ కోరగా దళితవాడలో ప్రభుత్వ మిగులు భూమి కోసం పలుమార్లు పలువురి మధ్య గొడవలు జరగగా ఘటన స్థ లాన్ని సందర్శించి అట్టి భూమిని గ్రా మపంచాయతీ ఆధీనంలో కి తీ సు కుని సరిహద్దులు నిర్ణయించే వరకుఎవరు కూడా వినియోగించు కోవద్ద ని ఇట్టి విషయాన్ని పంచాయతీ సెక్రె టరీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.





# తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై గంభీరంగా స్పందించాలి

*ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పలు విద్యా విధానాలు విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. విద్యార్థుల బాగు కోరి, న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న విద్యార్థి ఉద్యమకారుడు ఆదిత్య యాదవ్ మడారబోయిన ముఖ్యమైన నాలుగు డిమాండ్లను ప్రభుత్వానికి, విశ్వవిద్యాలయాల పాలక మండళ్లకు, తెలంగాణ విశ్వవిద్యాలయ చట్టాన్ని రూపొందిస్తున్న అధికారులకు ముందుంచారు. శనివారం ఉదయం హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ

హాజరు శాతం మరియు సెమిస్టర్ గ్రేడ్ ఆధారంగా ఆటోమేటిక్ డిటెన్షన్ విధానం రద్దు చేయాలి, ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కేవలం హాజరు లేకపోవడం లేదా గ్రేడ్ తక్కువగా వచ్చిందని విద్యార్థిని ఆ పదవ తరగతిలో నిలిపివేయడం అన్యాయమైన చర్య అని అన్నారు. విద్యార్థులకు మరో అవకాశం ఇవ్వాలి. మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి అని అన్నారు. 2. క్రెడిట్ల అమ్మకాన్ని ( 3000 5000 మధ్య) పూర్తిగా నిషేధించాలి.ఇది ఒక అవినీతి వ్యవస్థగా మారింది. కొంతమంది అధికారులు, డీలర్లు విద్యార్థులపై వాణిజ్య బంధనాలు పెడుతున్నారు అని అన్నారు. ఇది విద్యారంగంలో పచ్చ ద్రవ్య నీతిని తీసుకువస్తోంది. విద్యను వాణిజ్యంగా కాకుండా సేవగా చూడాలి.

ఇంటర్నల్ మార్కుల నిష్పత్తిని 60 గా, ఎక్స టర్నల్ మార్కులను 40 గా మార్చాలి. విద్యార్థి యొక్క ప్రాక్టికల్ పరిజ్ఞానం, క్లాస్‌పార్టిసిపేషన్, ప్రాజెక్టుల పనితీరు ముఖ్యమైనవి. ప్రస్తుత విధానంలో బహుళం భాగం ఎక్స టర్నల్ ఎగ్జామ్స్ మీదే ఆధారపడటం వల్ల నిజమైన ప్రతిభ వెలుగులోకి రావడం లేదు. మాల్‌ప్రాక్టీస్ కేసుల్లో మొత్తం సెమిస్టర్ రద్దు చేసే నియమాన్ని తక్షణమే రద్దు చేయాలి.ఇది విద్యార్థుల భవిష్యత్తుపై విపరీతమైన దెబ్బవేస్తోంది. తప్పు చేసిన విద్యార్థికి శిక్ష అవసరం కానీ, సెమిస్టర్ మొత్తాన్ని రద్దు చేయడం క్రూరమైన చర్య. దానికంటే మెరుగైన పరిష్కార మార్గాలు అందుబాటులో ఉన్నాయి. నియమాలు మానవీయంగా ఉండాలి.ఈ నాలుగు ప్రధాన సమస్యలు తెలంగాణ విశ్వవిద్యాలయ చట్టం లో 45తి నుండి 45నీ సెక్షన్ల కింద శాశ్వతంగా చేర్చాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే విధానాలు ఎప్పటికప్పుడు విద్యార్థుల సహాయంతో, వారి మానసిక స్థితిని పరిగణలోకి తీసుకొని రూపొందించాలి. ఈ డిమాండ్లు అనుసరించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను, విశ్వవిద్యాలయాల పాలకులను కోరుతున్నాం.విద్యా రంగాన్ని విద్యార్థి ప్రతిబద పరిరక్షించాలంటే విద్యార్థులకు శ్రద్ధ చూపాలి అన్నారు. ప్రెస్ మీట్ లో ఆదిత్య యాదవ్ తో పాటు వంశి రెడ్డి , కౌశిక్ పుప్పాల సాయి ,ధనుష్ రెడ్డి సాయికృష్ణ , భరత్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలీ

*రాయపర్తి ప్రభాతవార్త మే 3*

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్నా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈరోజు రాయపర్తి మండలం మహబూబ్ నగర్,గణేష్ కుండ తండా,రాగన్న గూడెం మీదుగా పెరికేడ్ గ్రామంలో సాగిన జై భీమ్ జై బాపు,జై సమిధన్ భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది,మరియు తెలంగాణ రాష్ట్రముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్, మరియు జై బాపు, జై బీమ్, జై సంవిధన్ కార్యక్రమ పాలకుర్తి ఇంచార్జ్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని శాలువాలతో సోడపు శ్రీనివాస్ ముదిరాజ్ సన్మానించారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రజ్ఞాలదరి చేత ప్రతిజ్ఞ చేయించారు,నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, దేశాన్ని పరీక్షించుకుందాం అనే నినాదాలు తో ముందుకు సాగారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డీ మాట్లాడుతూరాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన



ఉందని మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు,రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 70 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే నేడు బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోదీ ఆధ్వర్యంలో తిరోగమనంలో పయనిస్తు రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రతీ గడపకు వెళ్లి జైభీమ్ జైబాపు జైసంవిధాన్ కార్యక్రమం గురించి వివరిస్తామన్నారు,ప్రజా సమస్యల పరిష్కారం నియోజకవర్గ అభివృద్ధియే ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి గారి లక్ష్యమని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్




## 8 నుండి లక్ష్మీనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు

*గూడూరు, మే 3, ప్రభాతవార్త*

గూడూరులో కొలువుదీరి ఉన్న శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి ఎనిమిది రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్‌లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో భాగస్వాములై ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో



బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి వైశాఖ బహుళ విదియ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం గత అనేక సంవత్సరాలుగా ఆనవాయితిగా వస్తున్నదని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్ల వైపు ధృష్టి సారించినట్లు తెలిపారు. ఈనెల 8న అధ్యయనోత్సవాలతో ప్రారంభమై ప్రతి నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు, హోమాలతో ఈనెల 14 వరకు బ్రహ్మోత్సవాల వేడుక కొనసాగుతుందని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఈనెల 12న స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కరపత్రాల ఆవిష్కరణకు ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు చేపట్టాల్సిన కార్యాచరణ గురించి చర్చించి పలు అంశాలను తీర్మానించారు. కార్యక్రమంలో పింగిలి శ్రీనివాస్, కాల్సాని వేణుమాధవరెడ్డి, మేర్గ నరేష్, చిక్కుల నరేష్, పుల్లూరు భాస కర్, పానుగంటి నవీన్, కోరె కొమురయ్య, మండల కొమురయ్య, సమ్మెట కొమ్మాలు, నల్లతీగల మహిపాల్, సమ్మెట స్వామి, సమ్మెట సుధాకర్, ఆలయ పూజారి వేణుగోపాలాచార్యులతో పాటు పలువురు హనుమాన్ దీక్షా స్వాములు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, మే 3, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుర్రం వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పలువురు మృతుడి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేసారు. అనంతరం బ్రాహ్మణపల్లి శివారులోని ఇప్పలతండాలో దారావత్ బాలుకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును ఆయనకు వీరు అందజేసారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో బాలుకు సింఎఆర్‌ఎఫ్ నుండి ఆర్థికసాయమందిందన్నారు. ఈ కార్యక్రమంలో జున్నూరు వెంకన్న, బొల్లి సారయ్య, కారింగుల శ్రీను, కుమారస్వామి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే**

**-మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు**

**-నీట్ పరీక్షకు మొత్తం 345మంది అభ్యర్థులు హాజరౌతున్నట్లు వెల్లడి**



*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పికిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలల్లో 105 మంది మొత్తం 345 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులను రెండంచల నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి సూచించారు. నేడు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1:30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నీట్ యుజి ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా అభ్యర్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దనితెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షి ంచాలని అన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులుముందుగానే నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ ఫోటో) తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసేయ్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, పర్యవేక్షక అధికారులు ఆర్ శ్రీధర్, బి.బాలు నాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు

**-అర్హుల ఎంపికను త్వరగా పూర్తిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సొంతింటికల సాకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇళ్లను అందిస్తోందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు.శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇందిరమ్మ ఇళ్లపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, పరిశీలన అధికారులతో గూగుల్ మీట్ ద్వారా ఆయా పురపాలికలు, మండలాల వారీగా ఎంత మేరకు పూర్తి చేశారో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో భాగంగా జనగామ నియోజకవర్గంలో 13మంది, ఘనపూర్ నియోజకవర్గంలో 17మంది, పాలకుర్తి నియోజకవర్గంలో 10మంది పరిశీలన అధికారులు సర్వే చేస్తున్నారని తెలిపారు.ఈ మేరకు లక్ష్యాల వారీగా నిర్దేశించుకొని అర్హుల ఎంపికను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనలో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా



క్షేత్రస్థాయిలో సజావుగా సర్వేచేయాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు.అలాగే సర్వేచేసిన వివరాల పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. పరిశీలన చేసే క్రమంలో పారదర్శకంగా వ్యవహరించాల న్నారు. ఎలాంటి నిర్లక్ష్యం తగదని, సర్వేను పక్కాగా నిర్వహించాలన్నారు. గ్రామాల వారీగా పరిశీలన పూర్తి కాగానే అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించాలని వెల్లడించారు.ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, గృహ నిర్మాణ పీడీ మాతృనాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్య ఉంటే నేరుగా కలువండి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్**

*మహబూబాబాద్ బ్యూరో,మే3,ప్రభాతవార్త:*



ప్రజలు తమకు సమస్య వస్తే తనను కలిస్తే సమస్య పరిష్కారం దిశగా కృషిచేస్తానని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ అనేది ప్రజలకు సేవచేయడానికి ఉన్న సంస్థ అన్నారు. ప్రతి పౌరుడు తమ సమస్యలు, అభ్యర్ధనలు, పిర్యాదులను నేరుగా పోలీస్ అధికారులకు తెలియజేసే హక్కు ఉందని ఇందులో ఎటువంటి మధ్యవర్తులు, సిఫార్సు దారులు అవసరం లేదన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిరోజు విదివిదానాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు తమ సమస్యలను స్వయంగా చెప్పడం ద్వారా సమస్య త్వరితగతిన పరిష్కరం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల సౌకర్యార్థం న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో ఎటువంటి భయాందోళన లేకుండా నేరుగా కలసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. పోలీసులు ప్రజల స్నేహితులుగా ఉండే విధంగా వ్యవహరించడమే మా లక్ష్యం అన్నారు.

# భూమి ఉన్న ప్రతీరైతుకు ఈ-ఫార్మర్ రిజిస్ట్రీ

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 3 ప్రభాతవార్త :*



భూమి ఉన్న ప్రతీ రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఈ-ఫార్మర్ రిజిస్ట్రీ జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీరైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్)ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రకటనలో పేర్కొన్నారు.భూమి ఉన్న ప్రతీరైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ జరుగుతుందని,రెవెన్యూశాఖ ద్వారా సేకరించిన భూయాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ-ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదని, కేవలం రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని, పీఎం కిసాన్ లబ్దిదారులకు తదుపరి విడత లబ్ధిపొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదన్నారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# డ్రగ్ ఇన్స్ స్పెక్టర్ జాడెక్కడ.. !!

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో మెడికల్ షాపుల దందా అడ్డగోలుగా సాగుతోంది. పుట్టగొడుగుల్లా మెడికల్ షాపులు వెలసి, నిబంధనలు పాటించకుండానే మందుల విక్రయం సాగిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఏ ఒక్క మందుల దుకాణంలోనైనా వారు ఇచ్చే మందులకు సంబంధించి బిల్స్ ఇవ్వడమే మానేశారు. ఇదంతా అధికారి కనుసన్నలలోనే నడిచే ప్రైవేటు వ్యాపారమని చెప్పవచ్చు.డ్రగ్ ఇన్స్ స్పెక్టర్ జాడెక్కడ..బాధితులు మందుల దుకాణాల పై ఫిర్యాదు చేయాలనుకున్నా, డ్రగ్ ఇన్స్ స్పెక్టర్ ను కలవాలంటే సాధ్యపడటం లేదని వాపోతున్నారు.అసలు ఎన్ని మెడికల్ దుకాణాలున్నాయో అధికారికంగా ఇవ్వడానికి కూడా వెనుకాడుతున్నారంటే సదరు అధికారి అనుమతి లేని, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని దుకాణాలకు వత్తాసు పలుకుతున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏ ప్రభుత్వ అధికారి అయినా నెలలో ఒకటి రెండు రోజులు కనిపించకపోవడం సహజమైతే ఔషధ నియంత్రణ అధికారి మాత్రం సంవత్సరంలో రెండు, మూడు రోజులు కనిపిస్తే అదే గొప్ప అని చెప్పవచ్చు. ప్రజల ఆరోగ్యానికి నేరుగా సంబంధం ఉన్న మందుల వ్యాపారంపై అధికారుల నిరక్ష ్యమేంటి అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాన్ని హరించే ఈ అక్రమ వ్యాపారాన్ని ఆపాలని, సంబంధిత అధికారులు సమర్థవంతంగా స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.